తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
26 ఫిబ్రవరి 2026
పేజీలు : 12
Follow :

కుమ్మెర జాతర ఘటనలో

# నిందితులను శిక్షించాలి

## మృతి చెందిన పసిపాప కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శ

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి): బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, వారికి పది లక్షలతో ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి తక్షణ సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న అన్ని వర్గాల నాయకులను, కార్యకర్తలను కలిసి కుటుంబానికి సంఘీభావం తెలిపారు. తెలంగాణ సమాజం మొత్తం బాధతో, ఆవేదనతో తలదించుకునే దుర్మార్గమైన సంఘటన కుమ్మెరలో జరిగింది.





పసిపాప హంతకులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కడు ముమ్మాటికి దోషినే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయినా, స్థానిక ఎమ్మెల్యే, స్థానిక ఎంపీ ఎవరైనా ఆ పసిపాప ప్రాణాలు తీసిన హంతకులకు అండగా నిలబడటం ముమ్మాటికి తప్పే, హంతకుడు ఎవరైనా, ఏ పార్టీకి చెందిన వారైనా వారిని జైల్లో పెట్టా దాడి చేసిన 8 మంది పైన ముమ్మాటికి హత్యానేరం కింద కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని కేటీఆర్ అన్నారు. కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం అందించాలని కేటీఆర్ డిమాండ్ అన్నారు. పసిపాపను హత్య చేసిన హంతకులను శిక్షించి జైల్లో వేయాలి, అవసరమైతే ఉరిశిక్ష వేయాలి కానీ బయటకి వదలవద్దని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలలో జిల్లా కలెక్టర్ తనిఖీ



సంగారెడ్డి, టౌన్ ఫిబ్రవరి 25 (జనం సాక్షి) ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం పరీక్షల తొలి రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, షాహిన్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు.

పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్య ధోరణి వీడాలి

## అర్హులకు సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూడాలి

## రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 25 జనంసాక్షి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవుతూ, ప్రతి అర్హుడికి లాభం చేకూరేలా చర్యలు తీసుకోవాలని, అధికారుల నిర్లక్ష్య ధోరణి విడాలని, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కొల్లాపూర్ నియోజకవర్గం పరిధి వీపన్ గండ్ల మండలానికి సంబందించిన రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇల్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణం ప్రారంభించకపోవడానికి గల కారణాలను వ్యక్తిగతంగా తెలుసుకుని తగిన చర్యలు తీసకోవాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇళ్ల నిర్మాణం ఆలస్యం అవుతున్నట్లయితే, స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు కల్పించి వారికి సహకరించాలని మంత్రి స్పష్టం చేశారు. లబ్ధిదారులు అధిక వడ్డీ రుణాలు లేదా అప్పులు చేయకుండా అధికారులు మిగతా7లో



# భవనాల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 25 జనం సాక్షి. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా అప్పగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ శ్రీరంగాపురం మండల కేంద్రంలో పర్యటించి మండలంలో నిర్మాణంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు మిగతా7లో

# దశాబ్ద కాలం నిర్లక్ష్యం... ప్రజలకు నరకయాతన

## కొల్లూరు రింగ్‌రోడ్ అప్రోచ్ పనులపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం

## డిసెంబర్ 31లోపు పూర్తి చేయాలి ..



రామచంద్రాపురం, ఫిబ్రవరి 25(జనం సాక్షి) గత ప్రభుత్వం హయాంలో నాయకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా తెల్లాపూర్, కొల్లూరు ప్రాంత ప్రజలు రింగ్‌రోడ్డు చేరుకునేందుకు దాదాపు పదేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బుధవారం కొల్లూరు పరిధిలోని రింగ్‌రోడ్ అప్రోచ్ రోడ్డు, ఎగ్జిట్--టి2 మార్గాన్ని ఆయన పరిశీలించారు. మిగతా7లో



## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

మక్తల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో బుధవారం ఎం.జె.పి.బిసి బాయ్స్ మక్తల్ పాఠశాలలో జిల్లా స్థాయి ఎంపికలో క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంజెపి బాయ్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వి. స్వప్న తెలిపారు. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 28 నుండి మార్చి 2 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఇందర్ పాల్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగు రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొంటారని వి. స్వప్న తెలిపారు. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన ఎం జె పి విద్యార్థులను, అందుకు కృషిచేసిన ఎం జె పి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వి. స్వప్నను, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. గోపాలం, జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ కె .హెన్రీ, ఉపాధ్యాయ, బృందము, విద్యార్థులు అభినందించారు.

## నిరుపేదలకు సొంతింటి కల నెరవేరింది

**– మున్సిపాలిటీ కౌన్సిలర్ నాజియా మక్బూల్...**
**– 18వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన...**



కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 25,(జనంసాక్షి):-ప్రజా ప్రభుత్వంలో నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేరిందని కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ అన్నారు. బుధవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలను కౌన్సిలర్ నాజియా మక్బూల్ పరిశీలించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నాజియా మక్బూల్ మాట్లాడుతూ,,18వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లబ్ధిదారుడు దస్తీ ఈదన్నకు రెండవ విడత బిల్లు మంజూరు,మత్తమల్ల అలివేలుకు చివరి బిల్లు మంజూరైనట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 18వ వార్డులో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేటట్లు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ విజయ్,కాలనీవాసులు హాజి,ఆమెర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ

**ఎల్లవేళలా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా.. : సర్పంచ్ రాజేందర్ రెడ్డి**

చిలప్ చేడ్,25ఫిబ్రవరి జనంసాక్షి :- మండల పరిధిలోని శీలంపల్లి గ్రామంలో బుధవారం నాడు నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ కార్యక్రమం చెప్పటారు ఇట్టి భవనానికి రసుమారుగా రూ.20 లక్షలు మంజూరు కాగా, గ్రామంలోని మహిళా సంఘం భవనంకు రూ.10 లక్షలు మంజూరు కాగా ఇట్టి భవనాలకు ఏఈ మారుతి తో కలిసి గ్రామ సర్పంచ్ రాజేందర్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కిష్టారెడ్డి, వార్డు సభ్యులు రామ్ రెడ్డి, నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, భగవంతు రెడ్డి, గ్రామ కార్యదర్శి అఖిల్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# బస్తీ దావఖానాను ప్రారంభించండి

ఎంఆర్‌పిఎస్ ఐజ రాజు మాదిగ డిమాండ్
అల్లంపూర్ ఫిబ్రవరి 25(జనం సాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గంలో ఐజ మున్సిపాలిటీలోని 4వార్డ్‌లో బస్తీ దావఖానా నిర్మాణంపూర్తి అయ్యి, దాదాపుగా రెండు సంవత్సరాలు అయ్యింది! ఇప్పటి వరకు అట్టి హాస్పటల్ ను ప్రారంభించక పోవడం చాలా దురదృష్ట కరం, లక్షల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చించి,అట్టి భవన నిర్మాణం చేపట్టి, దానిని నిరుపయోగంగా వదిలి వెయ్యడం ఎంత వరకు సమంజసం, రాజు అన్నారు. అట్టి దావఖానా ప్రారంభిస్తే మా యొక్క బిజిలి కాలనీ ప్రజలకు చాలా ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. ఎందుకంటే ప్రతి చిన్న, చిన్న, ఆరోగ్య సమస్యలు ఏమి వచ్చిన,మా కాలనీ వాసులు ఐజ పట్టణ పరిధిలో గల ప్రభుత్వ దావఖానా కు వెళ్ళాలంటే దాదాపుగా లోకల్ ఆటోలకు ఒక్కొరికి బి50బి నుండి 60 ర ా పా య ి ల ు ఖర్చులు అవుతున్నాయి! దీనితో... రెక్కడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా చాలా నష్ట పోతున్నారు, కనుక కనీసం... బస్తీ దావఖానాన త్వరగా ప్రారంభిస్తే చాలా వరకు బిజిలి కాలనీ ప్రజలకు చాలా ఉపయోగ కరంగా ఉంటుందని ఆయన అన్నారు. కావున మా పై దయవుంచి జిల్లా కలెక్టర్ దృష్టి సారించి, తక్షణమే 4 వార్డ్‌లోని బస్తీ దావఖానా ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నామన్నారు.






# జిఐతో పేట చేనేతకు మరింత గుర్తింపు

**సిఈఓ తేజస్**

నారాయణపేట ఫిబ్రవరి 25(జనం సాక్షి): భౌగోళిక సూచిక జి ఐ ద్వారా నారాయణపేట చేనేతకు మరింత గుర్తింపు లభిస్తుందని చేనేత సి ఈ ఓ తేజస్ అన్నారు.అధికృత యూజర్ ఏజెన్సీ శిబిరం ద్వారా బుధవారం నారాయ ణపేటలో నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో, జౌళి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, చేనేత అభివృద్ధి కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో, భౌగోళిక సూచిక (+×) యూజర్ అధికరణ శిబిరంను ఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ శిబిరం యొక్క ప్రధాన ఉద్దేశ్యం వివరిస్తూ తేజస్ మాట్లాడుతూ స్థానిక చేనేత కార్మికులకు భౌగోళిక సూచిక సర్టిఫికేట్ పొందడం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. నమోదు ప్రక్రియలో వారికి మార్గదర్శనం చేశారు. జిఐ సర్టిఫికేషన్ కలిగి ఉండటం ద్వారా "నారాయణపేట చేనేత చీరలు" వంటి సంప్రదాయ హ్యాండ్లూమ్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు, మార్కెట్ విస్తరణ, లాభదాయకతను పొందు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన అధికారులు జి ఐ ద్వారా ఈ ప్రాంతానికి బ్రాండ్ విలువను పెంచడమే కాకుండా "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమానికి తోడ్పడుతుందన్నారు. ఎగు మతులను పెంచుతుందనీ, హ్యాండ్లూమ్ ఉత్పత్తులకు విలువను జోడిస్తుంది అని పేర్కొన్నారు. జి ఐ సర్టిఫికేషన్ ద్వారా కళాకారులను శక్తివంతం చేయడం తో పాటు సంప్రదాయాలు తో కూడిన విలువలు నేతదారుల పద్ధతులను రక్షించడం, అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త అవకాశాలను సృష్టించ డం లో సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతదారులు, కళాకా రులు, హ్యాండ్లూమ్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ నారా యణ పేట్ చేనేత చీరలు యొక్క గొప్ప వారసత్వాన్ని కాపాడుతూ ఆధునిక బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలను స్వీకరించ దానికి తమ కట్టుబడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ ఇన్చా ర్జి బిఎస్ గణేష్ ,అసిస్టెంట్ డైరెక్టర్ బాబు,టెక్నికల్ స్టాఫ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## ఐజలో ముమ్మరంగా వార్డుల పర్యటన



అల్లంపూర్ ఫిబ్రవరి 25(జనం సాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం లో ఐజ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా 1వ 2వ వార్డుల్లో ప్రజాప్రతినిధులు పర్యటించి సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టారు.

**1వ వార్డులో:** కౌన్సిలర్ కె. తిరుమలేష్ బిఆర్ఎస్ నేత మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు, డ్రైనేజీ క్లీనింగ్ చేపట్టారు. వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

**2వ వార్డులో:** కౌన్సిలర్ రజాక్ పర్యటించి స్థానికులతో చర్చించారు. డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ కౌన్సిలర్లు మురళి, మౌల, ఉప్పరి రవి, ఉత్తనూర్ బాష, శేఖర్, కాలనీవాసులు. తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల అందజేత



అల్లంపూర్ ఫిబ్రవరి 25(జనం సాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గంలోని ఆలంపూర్ చౌరస్తా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం అయిజ, మానవపాడు, ఇటిక్యాల, ఆలంపూర్, వడ్డేపల్లి మండలాలకు చెందిన బి406 మంది లబ్ధిదారులకు మొత్తం 4.66 కోట్లు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పంపిణీ చేశారు.బిఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే గారు, ప్రతి చెక్కు 1,00,116 విలువతో ఈ పథకం పేద కుమార్తెల వివాహాలకు గొప్ప ఆర్థిక భరోసా అందిస్తుందని తెలిపారు. "406 మంది లబ్ధిదారులకు 4.66 కోట్ల సహాయం అందించడం నాకు సంతోషకరం. ఉన్నది. ఆలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను" ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఆలంపూర్ నియోజకవర్గంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు హర్షనీయం

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

అల్లంపూర్ ఫిబ్రవరి 25(జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాడిన ఉద్యమకారులకు ఇండ్లు, స్థలం కేటాయించాలని పెన్షన్లు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు తీర్పు ఆదేశాలు ఇచ్చింది.. న్యాయమూర్తి జస్టిస్ విజయ సేన రెడ్డి ఉద్యమకారుల తరుపున పిటిషన్ వేసిన న్యాయవాది కరుణాకర్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి గారికి కోర్టు తీర్పు కంటే ముందే ప్రకటించిన రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి అలంపూర్ నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము . అలంపూర్ నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం విన్నపం ఏమనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉద్యమకారులకు న్యాయం చేస్తూ కోర్టు తీర్పు ప్రకారంగా ఎనిమిది వారాల లోపు ఉద్యమకారులు అందరికీ న్యాయం చేస్తారని మరియు ఉద్యమంలో పాల్గొన్న కొంతమందికి మాత్రమే కోర్టు కేసులు ఉన్నాయి. వారు అన్నారు



తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న చాలామంది పై కేసులు లేకపోవడం వల్ల అభయ హస్తం నందు అప్లై చేసుకోలేకపోయారు వారిని కూడా గుర్తించి పూర్తిస్థాయి విచారణ జరిపించి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర మొత్తం ఉద్యమకారులకు న్యాయం చెయ్యాలని వారు తెలిపారు. గార్లపాడు భూషణం, తుమ్మల రవి, గుమ్మ గోవర్ధన్, మాల మల్లికార్జున్, గణేష్,బీచుపల్లి, శంకర్ నాయుడు, దుబ్బన్న, మాల సంజన, ప్రభుదాస్, వివేకానంద, నరసింహులు, బిసన్న, మహేష్ అబ్దుల్ వహద్‌లి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

**16 వార్డులలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ముందడుగు**

**మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు**

మక్తల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) మక్తల్ మున్సిపాలిటీని రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందడుగు వేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతులు అన్నారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం మక్తల్ పట్టణంలోని 9, 10 మున్సిపాలిటీ వార్డు లలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు మాట్లాడుతూ నాటి పాలకుల పరిపాలనలో మక్తల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నేడు మక్తల్ మున్సిపాలిటీలోని 16 వార్డులను సైతం అన్ని విధాలుగా మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి చేస్తానని అన్నారు. మక్తల్ మున్సిపాలిటీ తో మొదలుకొని నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి తో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారములో ఉండడంతో అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. ఇప్పటికే మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్న విషయము తెలిసిందేనని అన్నారు. ఇందులో భాగంగానే మక్తల్ మున్సిపాలిటీలోని 16 వార్డులలో సైతం సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల ఏర్పాటు, తాగునీరు, విద్యుత్ వంటి సమస్యల తొలగింపుతో పాటు దోమల బెడదను నివారించే విధంగా చర్యలు తీసుకుంటానని చైర్పర్సన్ తెలిపారు. ఇంత చక్కటి అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తూ మక్తల్ మున్సిపాలిలోని అన్ని వార్డుల కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు, పెద్దలు సూచనలతో పాటు అందరి సహకారంతో అభివృద్ధి చేస్తున్నని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ శైవిరెడ్డి, కౌన్సర్ చెన్నమ్మ నీలప్ప, కాంగ్రెస్ నాయకులు అమర్ రెడ్డి, వాకిటి హనుమంతు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, వాకిటి శ్యామ్, భీమేష్, కల్లూరి గోవర్ధన్, భాస్కర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## పెబ్బేరు సంత విషయంలో.. మాజీ మంత్రి అసత్యాలు మాట్లాడుతున్నారు

**మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్**

పెబ్బేరు ఫిబ్రవరి 25 (జనం సాక్షి) పెబ్బేరు సంత విషయంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కార్పొకుల వెంకట్ రాములు అధ్యక్షత న సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో పెబ్బేరు సంత స్థలాన్ని భ్రష్టు పట్టించారని, ఇప్పుడేమో నీతి సూత్రాలు వల్లిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి సంత స్థలాన్ని అప్పగించేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకునే ప్రయత్నం మీరు చేస్తున్నారని ఒకసారి ఆత్మ విమర్శలు చేసుకోవాలని మండిపడ్డారు. ప్రజల మనిషిగా పేరున ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి ని విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు శివ సాయి, తాటికొండ కృష్ణ, పర్వీనా షకీల్, శివ భాగ్యలక్ష్మి,, ఎల్లారెడ్డి, యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**బాధిత కుటుంబానికి కోటి రూపాయిల ఎక్స్ గ్రేషియా ను ప్రభుత్వం ప్రకటించాలి**

**రజక సంఘం జిల్లా నాయకులు విజయ్**



ఖిల్లా ఘనపురం, 24, ఫిబ్రవరి (జనం సాక్షి ): నగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరా గ్రామ మల్లన్న గుట్ట జాతర లో రజకుల పై దాడిని తీవ్రంగా కండిస్తూ పాసిపప ను అత్యంత కిరతకంగా కాళ్ళ తో తన్ని చంపినా నిందితులకు న్యాయ స్థానం చట్ట పరమైన కఠినమైన శిక్ష ను అమలు పార్చాలని వనపర్తి జిల్లా రజక సంగం నాయకులు విజయ్ బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో పేర్కొన్నారు, విజయ్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని నిందితులపైన అత్యానేరం కేసు పెట్టాలి. అట్రాసిటీ వర్తింపజేయాలి, ఫాస్ట్ ట్రాక్ ఏర్పాటు చేసి నిందితుల్ని కఠినంగా శిక్షించాలని అవసరం మేరకు సిట్టింగ్ జడ్జ తో విచారణ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




## న్యాయవాదుల పరీరక్షణ చట్టం కోసం న్యాయవాదుల పాదయాత్ర

నారాయణపేట ఫిబ్రవరి 25(జనం సాక్షి):న్యాయవాదుల వృత్తి నిర్వహణలో తమ బాధ్య తలు నిర్వహిస్తున్న న్యాయ వాదుల పరిరక్షణ చట్టం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నారాయ ణపేట నుంచి న్యాయవాదు లు చలో హైదరాబాద్ కు బుధవారం నారాయణపేట నుంచి పాదయాత్రగా బయలు దేరారు. ఈ పాదయాత్ర ఉదయం 6 గంటలకు జిల్లా కోర్టు ముందు నుంచి ప్రారంబించారు. న్యాయవాదులు మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన దాడులలో దాదాపు 51 మంది న్యాయవాదులు బలైన కారణంగా ప్రభుత్వ పరిశీలనలో ఉన్న న్యాయ వాద పరిరక్షణ బిల్లును వెంట నే చట్టంగా మార్చాలని డిమాండ్ చేశారు. పాదయాత్రను కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్, నారా యణపేట బార్ అసోసియే షన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్,ఉపాధ్యక్షుడు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయ వాది నందు నామాజీ,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి ప్రారంబించారు. పాదయాత్రలో యువ న్యాయవాదులు ప్రవీణ్ నామాజీ,శ్రీకాంత్ చామకూర, సురేంద్ర చారి,వినోద్ కుమార్,రవి కుమార్, హన్మేష్,భరత్ కుమార్ మహ్మద్ రఫీ బయలు దేరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సాలి నారా యణ పి నరసింహులు యాదవ్ ,విజయభాస్కర్ రెడ్డి టి రామచంద్రయ్య అడ్వకేట్ ప్రవీణ్ కుమార్ నామాజీ, రవికుమార్ ,శ్రీకాంత్ చామకూర, వినోద్ కుమార్, అమిరుద్దీన్ ,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డీఎస్పీ లింగయ్య



నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25(జనం సాక్షి): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం అయిన సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలను డీఎస్పీ నల్లపు లింగయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులు సిబ్బం దికి భద్రతపరమైన సూచనలు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికా కుండా ప్రశాంత వాతావ రణంలో పరీక్షలు రాసెందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేశామని 163 బి ఎం ఎస్ ఎస్ (144) సెక్షన్ అమల్లో ఉన్నందున అనవసర గుంపులు ఏర్పడ కుండా చూడాలని, సెల్‌ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరా లను పరీక్ష కేంద్రాల్లోకి అను మతించవద్దని ఆదేశించారు. విద్యార్థులకు తాగునీరు,వైద్య సదుపాయాలు అందు బాటు లో ఉండేలా చర్యలు చేపట్టా లని తెలిపారు.పరీక్షల నిర్వ హణలో ఎలాంటి అవకతవ కలకు తావు లేకుండా కఠినం గా వ్యవహరించాలని అధికా రులను డీఎస్పీ ఆదేశించా రు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా, ప్రశాంతం గా, పారదర్శకంగా నిర్వహిం చేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోం దని ఆయన తెలిపారు. ప్రశ్నపత్రాల రవాణా సమ యంలోనూ, పరీక్షలు ముగి సిన అనంతరం జవాబు పత్రా లను పూర్తిస్థాయి పోలీస్ బందోబస్తుతో సురక్షితంగా పోస్ట్ ఆఫీస్ కు తరలించాలని ఆయన సూచించారు. డిఎస్పి తో పాటు ఎస్ఐ వెంకటే శ్వర్లు,సిబ్బంది ఉన్నారు.

# డూప్లికేట్ దందాలు చేసే ఇనుప గద్దలకు రోడ్డు ఇవ్వను



**నా పట్టా భూమి నుంచి అక్రమంగా వేసిన రోడ్డును తొలగించండి**

**కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయాలి**

శివ్వంపేట ఫిబ్రవరి 25 జనంసాక్షి : గ్రామాలలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసమే తమ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెత్తి, నోరు మొత్తుకుంటున్న కింది స్థాయిలో భూ కబ్జాదారులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై, ఇష్టరీతిన వివరిస్తున్నారనే ఆరోపణలు గుప్పు మంటున్నాయి. ముఖ్యమంత్రి చెప్పేదొకటి క్రింది స్థాయిలో జరుగుతున్నది మరొకటని, ముఖ్యమంత్రి మాటలకు చేతలకు పొంతన లేకుండా రాష్ట్రం లో ప్రజాపాలన నడుస్తుందని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఏ తోడు నీడ లేని వృద్ధ దంపతుల భూమిపై కన్నేసిన భూ అక్రమార్కులు భూ యజమానికీ తెలియకుండానే వారి పట్టా భూమిలో నుంచి అక్రమంగా ప్రైవేట్ వ్యక్తుల భూమికి రోడ్డు నిర్మిస్తున్నారు. ఇదేమి అన్యాయం అడిగిన వృద్ధ దంపతులను చంపేస్తామంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులు బందే విజయరెడ్డి రాంనాథ్ రెడ్డి లు బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయరెడ్డి మాట్లాడుతూ శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామానికీ చెందిన మాతండ్రి స్వర్గీయ దొంతిరెడ్డి నర్సింహారెడ్డికి మేము నలుగురం ఆడపిల్లలం సంతానం, అయితే మాకు మా వ్యవసాయ భూములను అందరికి సమానంగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారాని ఆమె తెలిపారు. గ్రామ శివారులో సర్వేనెంబర్ 25 లో 17 ఎకరాల భూమి ఉండగా పద్మారెడ్డి, నర్సింహారెడ్డి అన్నదమ్ములకు సమానంగా భూములున్నాయని, ఇందులో మా వంతు భాగానికి వచ్చిన భూమిలో నుండి ఇదే గ్రామానికి చెందిన దొంతిరెడ్డి రాంచంద్రారెడ్డి అక్రమంగా మట్టిరోడ్డును వేయిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నుండి సర్వేనెంబర్ 22, 23, 24, 25, 26 లలో నుండి బంగారమ్మ వరకు నక్షబాట రోడ్డు ఉండగా మమ్మల్ని పూర్తిగా అన్యాయం చేయాలనీ మాస్వంత పట్టా భూమిలో నుండి రోడ్డు వేయించాలని రాంచంద్రారెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆమె అన్నారు. నక్షబాట రోడ్డును సర్వే చేయించాలని గత ఏడాది నవంబర్ నెలలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతిపత్రం అందించామని, సాధర్ నాయకుడు, ప్రభుత్వ రెవెన్యూ సర్వేయర్ సర్వే చేయకుండా అడ్డుకుంటూ, మాపై దాడి చేస్తానని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుడినని అధికారులను మచ్చిక చేసుకుంటూ, బడా నాయకులతో ఫోనులు చేయిస్తూ, రాంచంద్రారెడ్డి మమ్మల్ని తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఇతర రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి నక్షబాటలోనే రోడ్డును నిర్మించాలని విజయరెడ్డి దంపతులు కోరారు.



## రోడ్డు భద్రతపై అవగాహన

, చిన్నశంకరంపేట ఫిబ్రవరి 25( జనం సాక్షి) : చిన్నశంకరంపేట మండలంలోని చందంపేట గ్రామంలోని ఎం ఎస్ ఎన్ కంపెనీ లో రోడ్డు భద్రతపై కార్మికులకు స్థానిక ఎస్సై నారాయణ బుధవారం అవగాహన కల్పించారు. వాహనాలు నడిచేటప్పుడు హెల్మెంట్ ధరించి, వాహనాలకు సంబంధించిన పత్రాలు ఉండాలని తెలిపారు. వాహనాలు అతివేగంగా నడపరాదనీ తన వెనుక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని తెలుసుకొని వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నియమ నిబంధనల ప్రకారమే నడపాలని సూచించారు


## సేంద్రియ వ్యవసాయంతో ప్రయోజనాలు



జనం సాక్షి ఫిబ్రవరి 25 నర్సాపూర్
నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో రైతులకు బుధవారం మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులపై రసాయనాల అధిక వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. సేంద్రియ వ్యవసాయం వల్ల ప్రయోజనాల కోసం ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు హేమలత దీప్తి శ్రీ వైష్ణవి హారని మృణాళిని శిరీష తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుల్చమ్మ.బిక్షపతి. ఉప సర్పంచ్ నవీన్. వార్డు సభ్యులు ఆంజనేయులు కృష్ణ ప్రవీణ్ మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు హేమలత దీప్తి శ్రీ వైష్ణవి హరిణి మృణాళిని. శిరీష గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

చిన్న శంకరంపేట ఫిబ్రవరి 25 (జనం సాక్షి)
మండలంలోశాలిపేట గ్రామంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన శాలిపేట్ సర్పంచ్ అక్కోల్ల నారాయణ, ఉప సర్పంచ్ పాలకిష్టయ్య, వార్డు సభ్యులు, శాలిపేట్ గ్రామానికి చెందిన సుమారు 40 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట బ్యూరో( జనంసాక్షి)
బుదవారం జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఇంటర్మీడియట్ -2026 బోర్డు మార్గదర్శకాల ప్రకారం అత్యంత పారదర్శకంగా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్ష రాసేలా విధులు నిర్వహించాలని చీఫ్ సూపరిండెంట్ ను ఆదేశించారు.

ఎక్కడ ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చూసుకోవాలి. పరీక్ష కేంద్రంలోకి పోన్ అనుమతి లేదని పూర్తి చెక్ చేశాకే లోపలికి అనుతించాలని, సెంటర్ చుట్టు 144 సెక్షన్ అమలుతో పాటు గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలిస్ అధికారులను ఆదేశించారు.

## మహిళా సమైక్య భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

సదాశివపేట ఫిబ్రవరి 25(జనం సాక్షి)
సదాశివపేట మండల పరిధిలోని నాగ్సాన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మహిళా డ్వాక్రా సమైక్య భవన నిర్మాణ పనులను బుధవారం గ్రామ సర్పంచ్ కాశీపురం రవి కుమార్, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన పదిలక్షల రూపాయల నిధులతో భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధి విషయంలో అందరూ పార్టీలకతీతంగా కలిసి రావాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతూ, గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అనూష, ఉప సర్పంచ్ పాలాడి ప్రశాంత్, గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ చంద్రశేఖర్, వార్డు మెంబర్లు, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు, నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.



## సరస్వతి దేవి విగ్రహ నిర్మాణానికి విరాళం



సిద్దిపేట, ఫిబ్రవరి 25 (జనం సాక్షి)
చిన్నకోడుర్ మండలం కస్తూరిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సరస్వదేవి విగ్రహ నిర్మాణానికి వంగ రాజేశ్వర్ రెడ్డి రూపాయలు 20,000 విరాళం అందించారు. బుధవారం రోజు గ్రామ యువకుడు పడిగె లింగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి ఆహ్వానం పాఠశాలను సందర్శించి సరస్వతి దేవి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఎ ఈ కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యకు ప్రతీకగా భావించే సరస్వతి అమ్మవారి విగ్రహ నిర్మాణం విద్యార్థుల్లో జ్ఞానాసక్తినిపెంపొందిస్తుందని .విద్యభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని అన్నారు .
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి స్వామి, ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు కందుకూరు సంతోష్, యువకులు పోచబోయిన శ్రీకాంత్, చరణ్, సంతోష్, మనోజ్ గౌడ్,మహేందర్ రెడ్డి,నరేందర్,తిరుపతి తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సర్పంచ్ బోయిని సంపత్



కోహెడ ఫిబ్రవరి 25:((జనంసాక్షి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తంగళ్ళపల్లి సర్పంచ్ బోయిని సంపత్ అన్నారు. బుధవారం సాయిక్రిష్ణ హాస్పిటల్ కోహెడ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో ఆయన పాల్గొని మాట్లాడారు. హాస్పిటల్ వారు ఇలాంటి కార్యక్రమాలు మా గ్రామం లో చేపట్టి వైద్య సేవలు అందించడం చాలా శుభ పరిణామం అని అన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ ఉచిత వైద్య శిబిరం ను నిర్వహించిన సాయిక్రిష్ణ హాస్పిటల్ కోహెడ వారికి కృతజ్ఞతలు తెలిపారు. తంగళ్లపల్లి గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత మెగా వైద్య శిబిరం ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని దాదాపు 20 వేల రూపాయల విలువ గల మందులు 250 మందికి ఉచితంగా అందజేశారు. బీపీ షుగర్ పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు అందజేయడం జరిగిందని సర్పంచ్ సంపత్ తెలిపారు. కార్యక్రమ అనంతరం నూతన పాలక వర్గానికి హాస్పిటల్ యాజమాని కనగండ్ల శ్రీనివాస్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో డాక్టర్లు జయంత్ ఎం బి బి ఎస్ , సాయి శ్రీ ఎం ఎస్ ఓ బి జి గైనకాలజిస్ట్ అధ్వర్యంలో పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరివేద లక్ష్మణ్ వార్డు సభ్యులు పడాల రజని, ఎగుర్ల ఐలేష్, ఎంర్రి రమేశ్, పొదిల సంధ్య, చెప్యాల భారతి, కొత్తూరు లక్ష్మి, మౌటం శ్రీనివాస్, చుంచు సుమన్, ద్యాగల శేఖర్, యాటెల్లి మౌనిక, చుక్క లీలా, పంచాయతీ కార్యదర్శి మేడి రమేశ్, కారోబార్ వేణు, కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పులి రాజు, పాము శ్రీకాంత్, ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పిల్లి సత్యనారాయణ, పిల్లి నర్సయ్య, చుంచు శ్రీనివాస్, మహమ్మద్ అబ్దుల్ రఫీ, దురిశెట్టి నరసింహ రెడ్డి, శ్రీరాముల రాజయ్య, చామంతుల తిరుపతి, పిల్లి సంపత్ కుమార్, కొత్తూరు కనకయ్య పాల్గొన్నారు.

# నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

కుమ్మెర సర్పంచ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

సంగారెడ్డిలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 25 (జనం సాక్షి)
నాగర్ కర్నూల్ తాడూర్ మండలం కుమ్మెర జాతరలో 2నెలల పసిబిడ్డను కాలుతో తన్ని హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి బస్టాండ్ వద్ద ప్లే కార్డులతో నిరసన .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ కుమ్మెర జాతరలో రజకులు, దళితులపై పాశవికంగా దాడి చేసి రెండు నెలల పసికందును హత్య చేసిన అగ్రకుల పెత్తందారులపై హత్యా కేసు, అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన సభ్య సమాజం సిగ్గు పడేలా ఉన్నదని అన్నారు. పెత్తందారులు బాధిత కుటుంబ సభ్యులను చిత్ర హింసలు పెడుతున్నా పోలీస్ ప్రేక్షక వహించారని అన్నారు.నిందితులను వదిలిపెట్టి,బాధితులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని అన్నారు. ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిఐ,ఎస్ఐలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనతో సంబంధం ఉన్న గ్రామ సర్పంచ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు.ముఖ్య మంత్రి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.భాదిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వారికీ సిపిఎం పోరాటం చేస్తున్నదని అన్నారు.
ఈ కార్యక్రమం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు యం యాదగిరి, నాయకులు అశోక్, రమేష్ గౌడ్, ఆశన్న గౌడ్,మంజుల,సతీష్, అర్జున్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూత



మునిపల్లి, ఫిబ్రవరి 25 ( జనం సాక్షి)
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని 6 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. మండలంలోని అల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్ సోదరులు తన తండ్రి నీలి వెంకటేశం జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ అందజేశారు. మండలంలోని కేజీబీవీ తాటిపల్లి పాఠశాల, తాటిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల, అంతారం జిల్లా పరిషత్ పాఠశాల, పెద్దచేల్మెడ జిల్లా పరిషత్ పాఠశాల, బుదేరా జిల్లా పరిషత్ పాఠశాల, పెద్ద గోపులారం జిల్లా పరిషత్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థికి పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భీమ్ సింగ్ మాట్లాడుతూ.. మారుమూల గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేయడం అభినందనీయమన్నారు. పదవ తరగతి విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. దాత నీలి లక్ష్మణ్ మాట్లాడుతూ తన తండ్రి నీలి వెంకటేశం జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సోదరులతో కలిసి విద్యార్థులకు అవసరమయ్యే పరీక్ష ప్యాడ్స్ ఇతర సామాగ్రి అందించడం జరుగుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమై జిల్లాస్థాయి కాకుండా రాష్ట్రస్థాయిలో కూడా ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భీమ్ సింగ్, మండల నోడల్ అధికారి భాస్కర్, కంకోల్ ప్రధానోపాధ్యాయులు తుకారం, టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సంతోషమ్మ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఐజ పెద్ద వాగు దగ్గర అదుపుతప్పిన తుఫాను

అల్లంపూర్ ఫిబ్రవరి 25(జనం సాక్షి)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ శివారులో ఉదయం కర్నూల్ రోడ్డు నందు పెద్దవాగు దాటిన తర్వాత ప్రమాదవశత్తు. గుర్రై కిందికి దూసుకెళ్లిన కర్ణాటకకు చెందిన తుఫాన్ వాహనం.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎస్సైకి ఆటో యూనియన్ ఘన సన్మానం



వెల్దండ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : వెల్దండ మండలంలోని శ్రీ సేవాలాల్ ఆటో యూనియన్ నూతన కమిటీ అధ్యక్షులు పోలే తిరుపతయ్య, ఉపాధ్యక్షులు పకాడి అంజయ్య ల ఆధ్వర్యంలో వెల్దండ ఎస్సై కురుమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై కురుమూర్తి మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు అందరూ సరైన పత్రాలు అందుబాటులో ఉంచుకొని ఇన్సూరెన్స్, ఫిట్నెస్ చేయించుకోవాలని, ప్రతీ ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల లింగయ్య, కోశాధికారి శ్రీను నాయక్, రామాంజనేయులు, సలహాదారులు లాలయ్య, లక్ష్మణ్ నాయక్, చంద్యనాయక్, శివ నాయక్, పోలే రాజు, ప్రవీణ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

మల్దకల్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి)మండల కేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా బుధవారం మొదటి సంవత్సరం తెలుగు,హిందీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు సిఎస్ నరసింహులు,డిపార్ట్మెంటల్ అధికారి శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో తెలుగు, హిందీ పరీక్షలకు గాను మొత్తం 159 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 155 మంది హాజరైనట్లు నలుగురు గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాన్ని జిల్లా పరీక్షల నియంత్రణ అధికారి దేవేందర్ రెడ్డి పరిశీలించినట్లు తెలిపారు.అదేవిధంగా పరీక్షా కేంద్రం ఏరియాలో శాంతి భద్రతలను అడిషనల్ ఎస్పీ శంకర్ పరిశీలించి వెళ్లినట్లు వారు తెలిపారు.

# మూడో వార్డ్ కౌన్సిలర్‌ని సన్మానించిన గాయకుడు

అల్లంపూర్ ఫిబ్రవరి 25(జనం సాక్షి)
అల్లంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపాలిటీ ఎన్నికల్లో 3వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన సందర్భంగా నా సతీమణి సంతోషమైనర్ బాబు ను శాలువతో సన్మానించిన ఆత్మీయ తమ్ముడు కవి గాయకుడు రేలారే ప్రసాద్.





## ధన్వాడ పోలీస్ ఎస్సైగా వెంకటేష్ గౌడ్

నారాయణపేట ఫిబ్రవరి 25 (జనం సాక్షి): ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఏ. వెంకటేష్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంతకు ముందు మహబూబ్‌నగర్ విఆర్‌లో విధులు నిర్వహిస్తూ ఉండగా, బదిలీపై ధన్వాడకు నియమితులయ్యారు. ఇప్పటి వరకు ధన్వాడ ఎస్సైగా విధులు నిర్వహించి న ఎస్సై రాజశేఖర్ మహబూ బ్‌నగర్ జిల్లా రాజాపూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై ఏ. వెంకటేష్ గౌడ్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎస్సై ఏ. వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి జిల్లా ఉన్నతాధి కారులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.


## తహసిల్దార్‌ను నియమించాలని వినతి



తెలకపల్లి, ఫిబ్రవరి 25, (జనం సాక్షి): మండలానికి నూతన తాసిల్దార్ ను నియమించాలని కోరుతూ బుధవారం మండల ప్రజలు, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలకపల్లి గ్రామపంచాయతీ 10వ వార్డు సభ్యులు కొమ్ము రాకేష్ మాట్లాడుతూ మాజీ తాసిల్దార్ జాకీర్ హుస్సేన్ పదవి విరమణ పొంది దాదాపు నెలరోజులు అవుతున్న ఇప్పటివరకు తాసిల్దార్ కార్యాలయానికి ఆయన స్థానంలో నూతన తాసిల్దార్ ను నియమించకపోవడం వల్ల తెలకపల్లి మండల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. భూములు రిజిస్ట్రేషన్ కాక, తెలకపల్లి మండల ప్రజలు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని వాపోయారు. వెంటనే నూతన తాసిల్దారును కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డపాకుల శివశంకర్, బండారు సంపత్ కుమార్, శ్రీను, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన కౌన్సిలర్

మక్తల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)
మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలతో దాదాపు 15 లక్షల రూపాయల నిధులతో డ్రైనేజీ పనులను స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కురి పావని ప్రారంభించగా మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, కమిషనర్ శ్రీరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని మాట్లాడుతూ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి నేతృత్వంలో మక్తల్ పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికే పలుచోట్ల సిసి రోడ్లు, డ్రైనేజీల పనులు ప్రారంభం కాగా తాజాగా 16వ వార్డులో 15 లక్షల రూపాయల నిధులతో డ్రైనేజీ పనులను ప్రారంభించామని, వార్డు కౌన్సిలర్ గా గెలిచిన వెంటనే సిసి రోడ్లో పనులు సైతం 16 వార్డులో ప్రారంభించామని, అవి తుదిదశకు చేరుకున్నాయని తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో 16 వార్డు తో పాటు మక్తల్ మున్సిపాలిటీ, నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుందామని, ప్రతి ఒక్కరూ మంత్రి వాకిటి శ్రీహరికి అండగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ టౌన్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి, ఫిబ్రవరి 25 ( జనం సాక్షి ) ఇంటర్ పరీక్షల మొదటి రోజు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, షాహిన్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, అధికారులు పాల్గొన్నారు.

# చేతివృత్తుల వాళ్లకు ప్రోత్సహించేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి




**సర్పంచ్ మద్దిలేటి యాదవ్**

శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 25 జనం సాక్షి.
శ్రీరంగాపూర్ గ్రామంలోనీ సామూహిక భవనంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి హ్యాండీ క్రాఫ్ట్ డిపార్ట్మెంట్ ద్వారా చక్కటి అవేర్నెస్ ట్రైనింగ్ ప్రోగ్రాం చేతివృత్తుల వాళ్లకు చైతన్యం కలిగించడం చేతివృత్తుల వాళ్లకు అనేక పథకాలు హ్యాండీక్రాఫ్ట్ డిపార్ట్మెంట్లో ఏమేం పథకాలు ఉన్నాయి దాని ద్వారా జరిగే లాభాలు ఐడి కార్డు ఇవ్వడము ఐడి కార్డు యొక్క గొప్పతనం ఐడి కార్డు ఆర్టిజన్ ని గుర్తించి ఇవ్వడం లాంటి ఎన్నో చక్కటి విషయాలు ఏడి హ్యాండీ క్రాఫ్ట్ సువర్చల చెప్పడం జరిగింది.మరి అదేవిధంగా బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ మాట్లాడుతూ చేతివృతులు చేసుకునే వాళ్లకు మా బ్యాంకు నుండి కూడా మేము ముద్రా ద్వారా రుణాలు ఇస్తామని చెప్పడం జరిగింది.
అదేవిధంగా పోలీస్ ఎస్ఐ హిమబిందు మాట్లాడుతూ మహిళలే గృహాలను నడిపిస్తారని మహిళా శక్తి చాల గొప్పదని ఆర్థికంగా రుణాలు తీసుకొని బాగుపడాలని సూచించారు.ఎంపీడీవో రవి నారాయణ మాట్లాడుతూ మండల పరిషత్తు ద్వారా కూడా అర్హులైన వారికి రుణాలు ఇస్తామని దానికి బ్యాంకు వారి సహకారం కూడా ఉండాలని కోరారు. మాజీ జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ చేతివృత్తుల వారిని ఆదుకోవాలని ప్రభుత్వాలను కోరారు.చేతివృత్తులే దేశానికి పట్టుకోమ్మలని సూచించారు. శ్రీరంగాపూర్ సర్పంచ్ మద్దిలేటి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని చేతివృత్తుల వారిని ప్రభుత్వాలు బ్యాంకులు రుణాల నుంచి ఆదుకోవాలని కోరారు. కె వి వి బి టి చైర్మన్ కోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని చేతివృత్తుల వారిని ఆదుకొని వారిలోని టెక్నాలజీని దేశానికి పరిచయం చేయలని కోరారు.

బ్యాంకులు.అధికారులు ముందుకు రావాలని సూక్ష్మతి, సూక్ష్మ వ్యాపారం వినియోగించుకోని అభివృద్ధి రాగాల్లోకి రావాలని చెప్పడం జరిగింది, ఇట్లాంటి అవకాశం మన ఊరికి తీసుకురావడం చాలా గొప్ప విషయమని చెప్పారు. వనిత జ్యోతి మహిళా సంఘం (ఎన్జీవో) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమ నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా అసిస్టెంట్ డైరెక్టర్ సువర్చల మాట్లాడుతూ శ్రీరంగాపూర్ లో ఈ కార్యక్రమం పెట్టినందుకు మా యొక్క స్ఫూర్తి ఆర్టిజన్ కి కూడా చక్కటి కార్యక్రమం అవగాహన చేసినట్టు ఉంటదని ఈ కార్యక్రమం పెట్టుకోవడం జరిగింది. అదే మినిస్ట్రీ ఫౌండేషన్ ద్వారా రాజ్ కుమార్ కూడా మాట్లాడుతూ చక్కటి విషయాలు మీద కూడా చెప్పడం జరిగింది అదేవిధంగా చాలా మంది మెప్మా నుంచి ఏపి ఎం చంద్రకళ కూడా మాట్లాడి చక్కటి విషయాలు చెప్పడం జరిగింది. ఇలాంటి అన్ని కార్యక్రమాలు చక్కగా హ్యాండీక్రాఫ్ట్ ద్వారా లాభాల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల చేతివృత్తుల వారు మహిళా సంఘాల వారు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# “ప్రజల ప్రాణాల పరిరక్షణే మా పరమావధి”

అల్లంపూర్ ఫిబ్రవరి 25(జనం సాక్షి)
ఐజ ప్రభుత్వ హాస్పటలయందు108 డ 102 అంబులెన్స్ సేవలపై నేషనల్ క్వాలిటీ ఆడిటర్ ఫయాజ్ షకీల్ ఫిజికల్ ఆడిట్ నిర్వహించారు. “ఉద్యోగమే బాధ్యత -- సేవే దైవం -- శ్రమే మా ఆయుధం -- ప్రజల ఆరోగ్యమే మా ఆకాంక్ష” అనే నినాదంతో 108 సిబ్బంది ప్రతిరోజూ ప్రజా క్షేత్రంలో అంకితభావంతో సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఐజ లో అంబులెన్స్‌లో ఉన్న ప్రతి మెడికల్ పరికరాన్ని నిశితంగా తనిఖీ చేశారు. అత్యవసర సమయాల్లో ఒక క్షణం కూడా విలువైనదే” అన్న దృష్టితో ఆక్సిజన్ సిలిండర్లు, సక్షన్ యంత్రాలు, మానిటర్లు, స్ట్రెచర్లు తదితర పరికరాల పనితీరును పరిశీలించారు. మందుల నిల్వలు, వాటి గడువు తేదీలు, స్టాక్ రిజిస్టర్, పేషెంట్ కేర్ రికార్డులు, కాల్ లాగ్ బుక్స్ వంటి పత్రాలను సమీక్షించారు.లి
సేవల నాణ్యతే మా గుర్తింపు” అన్న ఉద్దేశంతో సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం, రోగుల నిర్వహణ, పరిశుభ్రత ప్రమాణాలు మరియు భద్రతా నియమాలను కూడా పరిశీలించారు. సేవలను మరింత మెరుగుపరచేందుకు సూచనలు అందించారు.
ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నర్సింలు పైలెట్లు శ్రీధర్, భార్గవ్,అహ్మద్, పాల్గొని అవసరమైన వివరాలు . వివరించారు
ఈ సందర్భంగా బుధవారం నాడు జిల్లా మేనేజర్ రత్నమయ్య మాట్లాడుతూ, 108 అంబులెన్స్ సేవలు ప్రజలకు అత్యవసర సమయంలో వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సిబ్బందికి సూచన చేశారు



# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు - విద్యార్థులకు ముఖ్య సూచనలు

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి**

**ఎర్ర అంజయ్య**

**శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 25 జనం సాక్షి.** ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షకు హాజరవుతున్న సందర్భంగా కొన్ని ముఖ్య సూచనలు సలహాలు ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఇచ్చారు. 1)విద్యార్థులు పరీక్షలకు హాల్ టికెట్ తో హాజరుకావలెను. హాల్ టికెట్ లేనిచో పరీక్షలకు అనుమతించబడదు. 2) ఉదయం 8.30 నుండి విద్యార్థులను పరీక్ష హాల్లోకి అనుమతించబడును కాబట్టి విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవలెను. 3) విద్యార్థి హాల్ టికెట్ పై ముద్రించబడిన అన్ని వివరాలు సరి చూసుకోవలెను. 4)హాల్ టికెట్ పై ఫోటో కానీ సంతకం కానీ లేనిచో సంబంధిత ప్రిన్సిపాల్ కు తెలియపరచవలెను. 5) పరీక్ష హాలులో విద్యార్థికి ఇవ్వబడిన ఆన్సర్ బుక్ 24 పేజీలు కలిగి ఉంటుంది. ప్రతి పేజీ ముద్రించబడినదా లేదా చెక్ చేసుకోవలెను. 6) విద్యార్థి యొక్క ఓఎంఆర్ బార్కోడ్ షీట్ పై ముద్రించబడిన అన్ని వివరాలు చెక్ చేసుకొనవలెను. 7) ఓఎంఆర్ బార్కోడ్ షీట్ పై అడిగిన వివరాలు తప్ప ఎలాంటి వ్రాతలు వ్రాయకూడదు. ఓఎంఆర్ పై ఉన్న బార్కోడ్ చెదిరిపోకుండా చూసుకోవలెను. ఓఎంఆర్ బార్కోడ్ షీట్ ను ట్యాంపరింగ్ చేసిన డ్యామేజ్ చేసిన మాల్ ప్రాక్టీస్ కింద బుక్ చేయబడును. 8) ఇన్విజిలేటర్ ఇచ్చే ఫోటో అటెండెన్స్ షీట్ పై విద్యార్థి సంతకం చేయవలెను, మరియు మెయిన్ ఆన్సర్ బుక్ యొక్క నెంబరు రాయవలెను. 9) ఇన్విజిలేటర్ సరియైన క్వశ్చన్ పేపర్ ఇచ్చినాడా లేదా సరిచూసుకోవలెను, ప్రశ్నాపత్రంపై మీ హాల్ టికెట్ నెంబర్ రాయవలెను, ప్రశ్నాపత్రంపై ఎలాంటి రాతలు రాయకూడదు, రఫ్ వర్క్ చేయకూడదు, అలా చేసినచో మాల్ ప్రాక్టీస్ కింద బుక్ చేయబడును. 10) ప్రశ్నాపత్రాన్ని ఇతర విద్యార్థులకు ఇవ్వడం చేయకూడదు. విద్యార్థి 9 నుండి 12 గంటల వరకు పరీక్ష హాల్లోనే ఉండవలెను. 12 గంటలకు ముందు విద్యార్థిని ఎట్టి పరిస్థితులలో బయటకు పంపించడం జరుగదు. 11)విద్యార్థులను మొదటి అర్ధగంట చివరి అర్ధగంటలో ఎట్టి పరిస్థితుల్లో నేచురల్ కాల్స్ కి అనుమతించబడదు. 12) 12 గంటల తర్వాత విద్యార్థి రాసిన ఆన్సర్ బుక్కును విధిగా ఇన్విజిలేటర్ కి ఇవ్వవలెను. లేనిచో చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును. విద్యార్థులు ఆన్సర్ బుక్ పైన, గ్రాఫ్ పేపర్ పైన, మ్యాపు పైన పేరు గాని హాల్ టికెట్ నెంబర్ గాని రాయకూడదు. 13) సెల్ ఫోన్స్ గాని క్యాలిక్యులేటర్స్ గాని ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు గాని ఏ ఇతర ప్రింటింగ్ మెటీరియల్ గానీ పరీక్ష హాల్లోనికి అనుమతించబడవు. 14) పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి టెన్షన్ కి గురికాకూడదు. ఏవైనా మానసిక ఇబ్బందులు ఉంటే ఎవ్రీవ-హిూహిూ నెంబర్ 14416 కి ఫోన్ చేసి వారిని సంప్రదించగలరు. 15) ఒత్తిడి, ఉద్రిక్తత, ఆందోళన, భయము మొదలైన వాటికి సంబంధించిన ఏవైనా సమస్యలను అధిగమించడానికి విద్యార్థులకు సహాయపడటానికి కౌన్సెలింగ్ ఐ మార్గదర్శకత్వం కోసం మనస్తత్వవేత్తలు మరియు మానసిక వైద్యుల సేవలు 24 గంటలూ అందుబాటులో ఉన్నాయి, విద్యార్థులు టోల్ ఫ్రీ నంబర్ 14416ని సంప్రదించగలరు.

# ఇంటి పన్ను మాత్రం నిరుపేదలకు...ఇంద్రమ్మ ఇండ్లు మాత్రం దొరలకా...?

**బిజెపి మండల కార్యదర్శి శివ**

నారాయణపేట ఫిబ్రవరి 25(జనం సాక్షి):ఇంటి బిల్లు మాత్రం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మాత్రం దొరలకు ఇందిరమ్మ ప్రజాపాలన ఎటు పోతోందని నారాయణపేట మండల బిజెపి కార్యదర్శి శివ కుమార్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఇల్లు లేదు భూమి లేదు కనీసం టూ వీలర్ బైక్ కూడా లేదు భర్త చనిపోయినాడు పొట్టకూటికై ఇద్దరు పిల్లల్ని తీసుకొని హైదరాబాద్లో బతుకుతున్న వంటి ఆనంద మ్మ ఇల్లు కూలి 10 సంవత్సరాలు అవుతుందన్నారు. రేకులు వేసుకొని బ్రతుకు తుందని తెలిపారు. కానీ ప్రజా పాలనలో దరఖాస్తు చేయగా ఇందిరమ్మ ఇల్లులో లబ్ధి పొందలేదన్నారు. జలాల్పూర్ గ్రామంలో 30 ఇండ్లు మంజూరు అయినా కూడా అందులో కేవలం కాంగ్రె స్ కార్యకర్తలకు మాత్రమే మంజూరు చేయడం జరిగిందన్నారు. భూమి ఉన్న వాళ్లకు ఫోర్ వీల్ ఉన్నవాళ్లకు అని చట్టం పెట్టినా కూడా అన్ని ఉన్నవాళ్లకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందనీ తెలి పారు. ఏమీ లేని నిరుపేదలు ఎంతోమంది ఉన్నా కూడా వారికి ఇల్లు మంజూరు లేదనీ వితంతు పింఛను తీసుకోవ డానికి వెళ్తే ఇంటి పన్ను కట్ చేసుకొని మిగతావి ఇవ్వడం జరిగిందనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇదేనా ప్రజాపాలన అని ఇది ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. పేదలకు ఇల్లు ఇవ్వకపోతే బిజెపి ఆందోళన చేపడుతుం దని హెచ్చరించారు.



# దశాబ్ద కాలం నిర్లక్ష్యం... ప్రజలకు నరకయాతన

ట్రాఫిక్ రద్దీతో ప్రజలు, ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. రింగ్‌రోడ్డు పక్కనే ఎంతోమంది ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ ,ఇదే రోడ్డును ఉపయోగిస్తున్నప్పటికీ దశాబ్ద కాలంగా అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి కాకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఈ విషయమై రైల్వే శాఖ అధికారులతో పాటు హెచ్ఎండీఏ అధికారులతో పలు మార్లు చర్చలు జరిపినట్లు వెల్లడించారు. తాను ఎంపీగా గెలుపొందిన తర్వాతే ఎగ్జిట్--టి2 రోడ్ విస్తరణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అధికారులతో మాట్లాడి టెండర్లు పిలిపించి పనులు ప్రారంభించామని, ప్రస్తుతం దాదాపు 50 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్ 31లోపు పూర్తి పనులు ముగించాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వంలో మంత్రులు, అధికారులు ఈ ప్రాంత సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ఈదుల నాగులపల్లి, కొల్లూరు, తెల్లాపూర్ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఈ విస్తరణ పనులు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఎగ్జిట్--టు--ఎంట్రీ, ఎగ్జిట్ రోడ్ల విస్తరణ పనులను అధికారులు దశలవారీగా వేగవంతం చేసినట్లు వివరించారు.



ఉద్యోగుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రాత్రివేళల్లో ప్రధానంగా పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నట్లు చెప్పారు. రోడ్ల విస్తరణతో వాహన రాకపోకలు సులభతరమయ్యాయని, ముఖ్యంగా ఆఫీస్ సమయాల్లో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గిందని ఎంపీ పేర్కొన్నారు.

# అధికారుల నిర్లక్ష్య ధోరణి వీడాలి

అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం, ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థిక సహాయంతోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పథకం సక్రమంగా అమలవుతూ ప్రతి అర్హుడికి లాభం చేకూరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా వీపనగండ్ల మండల పరిధిలో ఆయా గ్రామాల్లో రైతుల భూ సమస్యల పైన వచ్చిన అర్జీలపై మంత్రి సమీక్షించారు. వీపనగండ్ల గ్రామానికి సంబంధించి సర్వే నెంబర్లు 389, 399,400,588,589లలో రెండు వర్గాల మధ్య ఉన్న భూ సమస్యను వెరిఫై చేసి పరిష్కరించి న్యాయం చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. దాంతోపాటుగా మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పెట్టుకున్న భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను సత్వరం పరిష్కరించి న్యాయం చేకూర్చాలన్నారు. రైతులు ప్రజల అర్జీలకు సంబంధిత అధికారులు జవాబుదారీతనంతో బదులు ఇవ్వాలని తెలియజేశారు. రైతులపై ఫిర్యాదులపై తహసిల్దార్లు క్షేత్రస్థాయికి వెళ్లి వెరిఫై చేసి సమస్య పరిష్కారం దిశగా మార్గం చూపాలన్నారు. రాబోయే 15 రోజుల్లో రైతుల అర్జీలు అన్నిటిని పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు ఏ స్థాయి వారైనా సరే చట్ట విరుద్ధంగా పనిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, ఇతర అధికారులు, వీపనగండ్ల మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భవనాల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వారం లేదా గరిష్టంగా 10 రోజుల్లో భవనాన్ని పూర్తి చేసి హ్యాండోవర్ చేయాలని స్పష్టం చేశారు. అనుమతించిన మ్యాప్ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని, ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. శ్రీరంగాపూర్ తహసిల్దార్ కార్యాలయం తో పాటు, రేవల్లి, ఏదుల మండలాల నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాలను సైతం వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం శ్రీరంగాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదామును సందర్శించి యూరియా ఎరువుల నిల్వలను పరిశీలించారు. యూరియా స్టాక్ బోర్డును తనిఖీ చేసి, నిల్వలు, సరఫరా వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు ద్వారా యూరియా బుకింగ్ ప్రక్రియ ఎలా జరుగుతోందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైన మేరకు ఎరువులు అందుబాటులో ఉంచాలని, పారదర్శకంగా పంపిణీ జరగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముంత మద్దిలేటి యాదవ్, తాసిల్దార్ రాజు, ఎంపీ డీవో రవి నారాయణ,మరియు ఏవో హైమావతి, సీఈఓ శివ,ఆర్ఐ రాధాకృష్ణ,తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించండి..

### అమీన్పూర్, పటాన్చెరు బల్దియా సర్కిల్ అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష

పటాన్చెరు ఫిబ్రవరి 25 (జనంసాక్షి) నూతనంగా ఏర్పాటైన పటాన్చెరు మరియు అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిళ్ల పరిధిలోని ప్రతి కాలనీలో విద్యుత్, మంచి నీరు, పారిశుద్ధ్యం అంశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని.. ఇందుకు అనుగుణంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రతి రోజు క్షేత్రస్థాయిలో పర్యటించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పటాన్చెరు, అమీన్పూర్ సర్కిల్ బల్దియా అధికారులు, హెచ్ఎండబ్ల్యుఎస్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సర్కిళ్ల పరిధిలో గల తెల్లాపూర్, ముత్తంగి, పటాన్చెరు, జెపి కాలనీ, అమీన్పూర్, బీరంగూడ, రామచంద్రాపురం, భారతి నగర్, బొల్లారం డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. రాబోయే వేసవి కాలానికి అనుగుణంగా రెండు సర్కిళ్ల పరిధిలోని ప్రతి కాలనీకి మంచినీరు ఇబ్బంది లేకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రదీప్ కుమార్, జ్యోతి రెడ్డి, హెచ్ఎండబ్ల్యుఎస్ జిఎం శ్రీనివాస్, విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావు, తహసిల్దార్లు వెంకటేష్, సరస్వతి, శానిటేషన్ డీఈ కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

చిలప్ చేడ్,25ఫిబ్రవరి జనంసాక్షి : మండల పరిధిలోని జగ్గంపేట గ్రామంలోని గల నవభారతి పాఠశాలలో బుధవారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులలో ప్రధానోపాధ్యాయులుగా సిద్దార్థ, కలెక్టర్గా రాఘవేంద్ర, డీఈవోగా రుత్విక్ గౌడ్, ఎంఈఓగా ఫాజిల్, ఉపాధ్యాయులు గా డి హర్షవర్ధన్, సాత్విక్ సహస్ర గీత సాహితి భాను ఎం హర్షవర్ధన్ ప్రసాద్ విగ్నేశ్వర్ గౌడ్ శ్రీ వర్ధన్ ప్రణయ్ ఓంకారేశ్వర్ వరుణ్ తేజ్,లు వ్యవహ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ గౌడ్ తెలియజేశారు. ఉపాధ్యాయులు మహేష్ నిరంజన్ దేవి గంగ వేణి, శిరీష, షరీఫా సరోజ భవాని శిరీష భువనేశ్వరి లావణ్య నాగరాణి భవాని పర్యవేక్షించారు.

## ఆలయ నిర్మాణానికి విరాళము



అమీన్పూర్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) : బీరంగూడ గుట్టపై నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి కూరగాయల వ్యాపారి సందీప్ రూ. 11,116 విరాళం అంద జేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కొల్లూరు మల్లేశం, రాజ్ మల్లేష్ సందీప్ ని అభినందించారు. ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

## కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 25 : మండల పరిధిలోని చుంచనకోట గ్రామంలో బుధవారం స్కిల్ డెవలప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ కేంద్రాన్ని ఏరియా మేనేజర్ ఎం.సౌజన్య తో కలిసి సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వట్టిపల్లి ఆగయ్య,పంచాయతీ కార్యదర్శి ఈ. రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ జి.వంశీ, గొల్లపల్లి రజిత, టీచర్ అనిత,కారోబార్ పంతం రాజు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమ్మ గుడి భూమి పూజ చేసిన సర్పంచ్ చంద్రశేఖర్

చేర్యాల ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :
చేర్యాల మండలంలోని అర్జున్ పట్ల గ్రామంలో దుర్గమ్మ గుడి పూజ నిర్మాణ పనులను సర్పంచ్ లింగంపల్లి చంద్రశేఖర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమంలో మద్దూరు మండలం మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి,చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకునూర్ గ్రామ సర్పంచ్ కొమ్మురవి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు బైతి శ్రీశైలం, స్థానిక వార్డు మెంబర్లు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పవిత్రమైనది రంజాన్ మాసం



## మజీద్ లో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసిన శ్రీనివాస్

సంగారెడ్డి, ఫిబ్రవరి 25 ( జనం సాక్షి)
ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని జెస్సి గ్రేసి ఫౌండేషన్ చైర్మన్ భూత్కూర్ తలారి శ్రీనివాస్ పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల విరమణ సమయంలో స్వచ్ఛమైన నీరు అందించాలని ఉద్దేశంతో బుధవారం వట్పల్లి మండలంలోని భూత్కూర్ గ్రామంలో గల మజీద్ లో సొంత డబ్బులతో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ముస్లింలకు ఉపవాస దీక్షల విరమణ సమయంలో స్వచ్ఛమైన నీరు అందించాలనే సంకల్పంతో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నెల రోజులపాటు ముస్లిం సోదరులు నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలు కొనసాగిస్తారని తెలిపారు. కార్యక్రమం లో మైనార్టీ యువకులు పాల్గొన్నారు.

# బివిఆర్ఐటిలో ఘనంగా బగ్గీల పోటీలు




జనంసాక్షి ఫిబ్రవరి25 నర్సాపూర్
దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే 19వ ఎడిషన్ బాజా సే ఇండియా 2026, మెకానికల్ బాజా విభాగం, , బి వి రాజు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైంది. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్‌టియు హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ టి కిషన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ నిర్వహిస్తున్న మెకానికల్ బాజా సె ఇండియా 2026 ప్రారంభోత్సవంలో, ముఖ్య అతిథి ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్, అంతర్గత దహన యంత్రాల నుండి ఎలక్ట్రిక్ వాహనాలకు మారుతున్న నేటి యుగంలో, అభివృద్ధి చెందుతున్న ఇ వి టెక్నాలజీల చుట్టూ ఉన్న అనిశ్చితుల గురించి మాట్లాడారు.

ముఖ్యంగా ఎఐ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీల ప్రభావంతో వేగంగా మారుతున్న ప్రకృతి దృశ్యంలో, విద్యార్థులు ఆచరణాత్మక అనుభవాన్ని పొందడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. బాజా వంటి కార్యక్రమాలు విద్యార్థుల బహిర్గతం, విశ్వాసాన్ని పెంపొందించడం కంపెనీలు చురుకుగా కోరుకునే నైపుణ్యాల అభివృద్ధికి గణనీయంగా దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఆహ్వానం కోసం బివిఆర్ఐటి నిర్వహణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.
బలరాజ్ సుబ్రమణ్యం, ఛైర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, బాజా సే ఇండియా, స్వాగత ప్రసంగంలో వారు మాట్లాడుతూ ఈ పోటీ అనుభవాత్మక విద్యకు జాతీయ వేదికగా ఎలా ఎదిగిందో వివరించారు. పరిశ్రమ--విద్యాసంస్థల మధ్య బలమైన అనుబంధాన్ని ఏర్పరుస్తూ, భవిష్యత్ మొబిలిటీ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో బాజా సే ఇండియా ట్రైలర్ టీజర్ ప్రదర్శించబడింది. దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో సాంకేతిక ప్రతిభను ఎలా పెంపొందిస్తుందో వివరిస్తూ ఈ వీడియోలు కార్యక్రమానికి బలమైన నేపథ్యాన్ని అందించాయి.

శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శ్రీ ఆదిత్య విస్సం మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి. మాట్లాడుతూ, "మా విద్యాసంస్థల్లో సాంకేతిక విద్యాభివృద్ధి వినూత్న కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తాం అన్నారు.
టైటిల్ స్పాన్సర్ ప్రతినిధిగా శ్రవణ్ కుమార్, టెరిటరీ మేనేజర్ -- రిటైల్, నిజామాబాద్, బిపిఎల్ సి వారు మాట్లాడుతూ పరిశ్రమల భాగస్వామ్యం విద్యార్థుల అభివృద్ధికి ఎంత ముఖ్యమో వివరించారు.

ఇదివరకూ బీవీఆర్ఐటీ, ఈ బాజా సె ఇండియా 2024 మార్చి 6--11, 2024 ఈ బాజా సె ఇండియా 2025 ఫిబ్రవరి 20--25, 2025 లను విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం మెకానికల్ బాజా సె ఇండియా 2026ను ఆతిథ్యం ఇస్తూ, దక్షిణ భారతదేశంలో వరుసగా మూడు ఎడిషన్లను నిర్వహించిన ఏకైక విద్యాసంస్థగా గుర్తింపు పొందింది. క్యాంపస్లో ప్రత్యేకంగా నిర్మించిన ఎటివి ట్రాక్ గో-కార్టింగ్ ట్రాక్ ఉన్నాయి.

సస్పెన్షన్, బ్రేకింగ్, యాక్సిలరేషన్, మాన్యువరబిలిటీ పరీక్షల కోసం రూపొందించిన ఈ ట్రాక్లు దేశంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఉన్న అరుదైన ఆటోమోటివ్ పరీక్షా సదుపాయాలలో ఒకటిగా నిలుస్తున్నాయి ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మిప్రసాద్ ప్రిన్సిపాల్ సజయ్ ధుబే మేనేజర్ బాపిరాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సులో గీతం అధ్యాపకుడికి ఉత్తమ పత్ర అవార్డు

పటాన్చెరు ఫిబ్రవరి 25 (జనంసాక్షి)
గీతం అధ్యాపకుల కృషి మరోసారి విద్యారంగ నిపుణుల ప్రశంసలను అందుకుంది.



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లో అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. శ్రీధర్ ఫైనాన్స్ ట్రాక్ లో మొదటి స్థానం పొంది, ఉత్తమ పత్ర అవార్డును గెలుచుకున్నారు. బెంగళూరులోని క్రైస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇటీవల నిర్వహించిన వ్యాపార ఆవిష్కరణ, పరివర్తనపై అంతర్జాతీయ సమావేశం ఐసిఎస్బిఐటి 2026లో ఆయన ఈ ప్రశంసలందుకున్నారు. 'స్థిరమైన పరివర్తన, ఆర్థిక మార్కెట్లు: పర్యావరణ హిత సాంకేతిక సంస్థలలో ఐబీసీ పాత్ర' అనే శీర్షికన డాక్టర్ శ్రీధర్ సమర్పించిన పరిశోధనా పత్రం సమీక్ష మండలి మన్ననలను చూరగొంది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తాతో సహ గీతం నాయకత్వం ఈ విజయాన్ని సాధించిన డాక్టర్ శ్రీధర్ ను అభినందించింది. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించమని ఆయనను ప్రోత్సహించింది.

**గీతంలో వందేమాతరం 150వ వార్షికోత్సవం**

గీతం విశ్వవిద్యాలయంలో బుధవారం వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపుకున్నారు. వందేమాతరం పూర్తి గీతాన్ని సామూహికంగా పాడారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రేరేపించిన, జాతీయ ఐక్యత, మాతృభూమి పట్ల భక్తికి ప్రతీకగా నిలిచిన జనాదరణ పొందిన కూర్పుకు ఈ కార్యక్రమం ద్వారా నివాళు లర్పించారు.భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం, దేశభక్తి పట్ల తమ గౌరవాన్ని పునరుద్ఘాటిస్తూ గీతం అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మంత్రి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన శ్రీనివాసాచారి



తూప్రాన్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి): రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామి సమక్షంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తూప్రాన్‌కు చెందిన సామాజిక కార్యకర్త, విద్యావేత్త కె. శ్రీనివాసాచారి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం శ్రీనివాసాచారి రచించిన "21వ శతాబ్దంలో మానవవాదం" గ్రంథాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఇన్‌చార్జ్, సిద్దిపేట జిల్లా ప్రాదేశిక కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో గత అనేక సంవత్సరాలుగా అవినీతి వ్యతిరేక పోరాటం చేస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న తూప్రాన్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు శ్రీనివాసాచారిని పార్టీ శ్రేణులు సాదరంగా ఆహ్వానించాయి. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ జ్యోతి కృష్ణ ముదిరాజ్, నాగరాజు గౌడ్, జింక మల్లేష్ తదితర జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పరిపాలనకు శ్రీనివాసాచారి అనుభవం పార్టీకి బలాన్నిస్తుందని పేర్కొన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఒకటవ వార్డులో ఆయన చేసిన ప్రచారం వల్ల పార్టీ ఓటు బ్యాంకు గణనీయంగా పెరిగిందని తెలిపారు. 2009 నుండి తూంకుంట నర్సారెడ్డి తో సన్నిహితంగా పనిచేస్తున్న శ్రీనివా సాచారి, తూప్రాన్, గజ్వేల్ నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విశ్వనాథ శాస్త్రి శతజయంతి ఉత్సవాలకు రండి

## - పుష్పగిరి పీఠాధిపతికి ఆహ్వానం



శివ్వంపేట ఫిబ్రవరి 25 జనంసాక్షి : పుష్పగిరి పీఠాధీశ్వరులు శ్రీ అభినవోద్దండ విద్యా శంకరభారతీ మహాస్వామి వారిని తెలంగాణ వైతాళికులు, జ్ఞానినిధి శాస్త్రుల విశ్వనాథశాస్త్రీ శత జయంతి మహోత్సవానికి రావాల్సిందిగా ప్రముఖ వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ దంపతులు ఆహ్వాన పత్రిక అందజేశారు. బుధవారం పుష్పగిరి పీఠానికి వెళ్ళిన వెంకటేశ్వర శర్మ దంపతులు ఫిబ్రవరి 28 న, మార్చి 1న మండల కేంద్రమైన శివ్వంపేటలోని బగలాముఖీ శక్తిపీఠంలో పూర్వ వేద విద్యాపీఠ నిర్వాహకులు, వేద ఘణపాటి శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి యొక్క శత జయంతోత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించనున్నట్లు ఆయన పీఠాధిపతికి తెలియజేశారు. వారి కుమారులమైన శాస్త్రుల దేవదత్తశర్మ వెంకటేశ్వరశర్మ, వామన శర్మ ఆధ్వర్యంలో ఈ నెల 28న సాయంత్రం 6 గంటలకు శోభయాత్ర, రాత్రి 7 గంటలకు జ్యోతి ప్రజ్వలన, ఆ తదుపరి గురువందనం, విశ్వనాథశాస్త్రి యొక్క రాజోపచార పూజలు అలాగే మార్చి 1 న ఆదివారం ఉదయం 5 గంటలకు గణపతి హోమం, శ్రీచక్రార్చన, ఉదయం 8గంటలకు జ్యోతిప్రకాశనం, గురువందనం, గురు పాదుకపూజ, ఆ తదుపరి వేదశాస్త్ర చర్చ ఉదయం 11 గంట ల నుండి సభ కార్యక్రమం ప్రారంభం కానున్నదని వివరించారు. ఈ సభలో విశ్వనాథ శాస్త్రియొక్క వైదుష్యంపై విభిన్న అంశాలమీద ప్రసంగాలు ఉంటాయని, మధ్యాహ్నం 1-30 గంట నుంచి 3 గంటల వరకు భోజన విరామం, సాయంత్రం 4 గంటలకు ధర్మశాస్త్ర శతజయంతి మహోత్సవ సభ, ఆ సభలోని శాస్త్రి గారియొక్క స్మారక సంచిక ఆవిష్కరణ అలాగే లఘుచిత్ర ప్రదర్శన, పండిత సన్మానం, వందన సమర్పణ ఉంటుందని నిర్వాహకులు పీఠాధిపతి కి తెలియజేశారు.

# నేటి నుంచి రంగనాయక స్వామి ఉత్సవాలు





కొల్చారం, ఫిబ్రవరి 25 (జనం సాక్షి): మహా సంప్రోక్షణ అనేది ఆలయానికి ప్రాణ ప్రతిష్ఠ లాంటిది... ఈ మహత్తర కార్యక్రమం ద్వారా రాబోయే వందేళ్ల పాటు స్వామివారి దివ్య శక్తి భక్తులందరికీ ప్రసాదమవుతుందని పండితుల అభిప్రాయం... స్వామివారి విగ్రహంలో ఉన్న శక్తి, ఆలయ శిఖరంపై కూడా అదే విధమైన ఆకర్షణ శక్తిగా ప్రసరిస్తుందన్నది శాస్త్రోక్తమైన నిత్య సత్యం. శిఖరం నుండి స్వామివారి వరకు, ఇతర దేవతా మూర్తులకు నిర్వహించే ఈ మహా సంప్రోక్షణ కార్యక్రమం మన కళ్ల ముందు జరగడం ఎంతో మహాభాగ్యం. ఇది వందేళ్లకు ఒకసారి కలిగే అరుదైన అదృష్టంగా భావించాలి... మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని వ్యాపార కేంద్రమైన రంగంపేటలో "శ్రీ రంగనాయక స్వామి ఆలయ మహా సంప్రోక్షణ మహోత్సవం" ఈనెల 26, 27, 28 వ తేదీల్లో రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారి దివ్య ఆశీస్సులతో, శ్రీ రంగనాయక స్వామి ఆలయ అభివృద్ధి సమితి (భజన మండలి భక్తులు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఘనమైన ఏర్పాట్లు చేశారు. ఈ దేవాలయ చరిత్రలోకి వెళ్తే సుమారుగా 17 వందల శతాబ్దంలో రెడ్డి రాజుల కాలంలో నిజాం రాజులచే ఆడపులిగా పిలవబడ్డ 'రాణి శంకరమ్మ' దత్తత పుత్రుడైన రాజ సదా వరెడ్డి కాలంలో ఆలయం నిర్మించబడినదిగా చరిత్ర ద్వారా తెలియవస్తుంది. ఇక్కడి స్వామి వారి విగ్రహం పూర్తిగా శ్రీరంగంలోని స్వామివారిని పోలి ఉండడం కనిపిస్తుంది. స్వామి వారి పక్కనే 12 మంది ఆళ్వార్లు కనిపిస్తారు. శ్రీరంగం నుంచి మహా ప్రసాదాన్ని తీసుకువచ్చి, అఖండ దీపములచే స్వామివారిని నెలకొల్పారు. పూర్తి రాతి కట్టడం డంగు సున్నంతో నిర్మించబడ్డ దేవాలయం కొంతమేర దెబ్బ తినడం జరిగింది. దీంతో భక్తుల సహకారంతో రంగనాయక భజన మండలి,ఆలయ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేపట్టి పునర్నిర్మాణం గావించారు. "శ్రీ రంగనాయక స్వామి ఆలయ మహా సంప్రోక్షణ మహోత్సవం" ఈనెల 26, 27, 28 వ తేదీల్లో రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారి దివ్య ఆశీస్సులతో, శ్రీ రంగనాయక స్వామి ఆలయ అభివృద్ధి సమితి (భజన మండలి భక్తులు) ఆధ్వర్యంలో 26 న గురువారం గణపతి పూజ, పుణ్యాహవచనం, వాస్తు హోమం, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ఉంటుంది. 27 న శుక్రవారం వేద పారాయణం ద్వారా తోరణ, విష్ణు సహస్ర పారాయణం పూజాది కార్యక్రమాలు. 28న శనివారం ధ్వజ కుంభ ఆరాధన, మహా పూర్ణాహుతి, విగ్రహ మూర్తి స్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి. మూడు రోజుల పాటు నిత్య హోమం జరగనుంది. ఇందుకు సంబంధించి ఆలయ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.





# పీఎం శ్రీ నిధులతో పాఠశాల్లో పనులు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి): పీఎం శ్రీ నిధులను నిబంధనలకు అనుగుణంగా ఖర్చు చేయాలని... ఏ ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మెదక్ జిల్లాలోని 31 పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరై ప్రతి పాఠశాలకు మంజూరైన నిధులను మార్చి రెండవ తారీఖు వరకు ఖర్చు చేయాలని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా ఖర్చు చేసి పాఠశాల మరియు విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా చూడాలని నియమాలు పాటించకుండా ఖర్చు చేసినటువంటి ప్రధానోపాధ్యాయులు అందరి పైన క్రమశిక్షణ రహిత చర్యలు తీసుకుంటానని తెలిపారు. అలాగే పాఠశాలకు మంజూరైనటువంటి సివిల్ వర్క్స్ అన్ని కూడా సకాలంలో పూర్తయ్యే విధంగా సంబంధిత కాంట్రాక్టర్లు మరియు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారితో సంప్రదించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, ఫైనాన్స్ అండ్ అకౌంట్ ఆఫీసర్ సుదర్శన మూర్తి, ఏఎస్ఓ నవీన్, సీఎంవో రాజు,మెదక్ మండల విద్యాధికారి శంకర్ పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా

**పరీక్షా కేంద్రాలను సందర్శించిన మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్**



మెదక్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి): జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మెదక్ టౌన్ కేంద్రంలో పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, మెడికల్ ఎమర్జెన్సీ టీమ్‌లు, విద్యార్థులకు కల్పించిన కనీస వసతులు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రథమం .. ప్రశాంతం

పాపన్నపేట,ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : ఇంటర్ ప్రథమ సంవత్సర తెలుగు,హిందీ పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా జరిగాయి. బుధవారం పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని మెదక్ ఆర్డీవో రమాదేవి,స్థానిక తహశీల్దార్ సతీశ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. 206 గాను 203 విద్యార్థులు పరీక్ష రాశారు. కళాశాల,పోలీస్,వైద్య సిబ్బందికి ఆర్డీవో తగు సూచనలు చేశారు. తెలుగు 144 గాను 142 మంది,హిందీ 62 గాను 61 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. చీఫ్ సూపరింటెండెంట్ సతీశ్ తదితరులు ఉన్నారు.



# మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన కౌన్సిలర్లు

సంగారెడ్డి, ఫిబ్రవరి 25 ( జనం సాక్షి)
సదాశివపేట పట్టణంలోని నూతన మున్సిపల్ కౌన్సిలర్లు సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట్ స్వామిని కలిశారు. బుధవారం టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి నేతృత్వములో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రిని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైనటువంటి సదాశివపేట పురపాలక సంఘం మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరు , 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు , శజ్జీ భాయ్, గోపి ప్రియాంక, వాజీద్, గారెల గౌరీదేవి తుల్జారామ్, లక్ష్మీ ప్రియ,కుతేజ ఫాతిమ, గౌసియా బేగం, కొత్త గొల్ల లావణ్య, పాతదొడ్డి అనిత, శంకర్ గౌడ్,దుబాయ్ వాజీద్, పట్లూరి రోజా, ఎరుకలనర్సింలు, బేగరి అరుణ్, ఆకుల నిఖిత కౌన్సిలర్స్ కలిసి మంత్రి గారికి పుష్పగుచ్చాన్ని అందించి ధన్యవాదములు తెలియ జేశారు. గెలిచిన కౌన్సిలర్స్ అందరికి జిల్లా మంత్రి వివేక్ నూతన కౌన్సిలర్స్ అల్ ది బెస్ట్ చెప్పారు.
ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పెండింగ్‌లో ఉన్న పనుల ఆమోదం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు, స్ట్రీట్‌లైట్లు, పార్కుల అభివృద్ధి వంటి అంశాలకు నిధులు కేటాయించాలని కౌన్సిలర్లు విజ్ఞప్తి చేశారు. అలాగే పేదల గృహ నిర్మాణ పథకాలు వేగవంతం చేయాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి వివేక్



వెంకట్ స్వామి స్పందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం కట్టుబడిఉందని తెలిపారు. ప్రతిపాదించిన పనులను సంబంధిత అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో సదాశివపేటకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగి హఠాన్మరణం



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి బిజినపల్లికి చెందిన బింగి వెంకటేష్ (35)సం.లు మంగళ వారం రాత్రి గుండెపోటు రావడంతో ఆకస్మికంగా హఠాన్మరణం చెందాడు. అతని అకాల మృతికి మెడికల్ కళాశాల వైద్యులు, సహ ఉద్యోగులు, ఇతర వైద్య సిబ్బంది, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి వైద్యులు, సహ ఉద్యోగులు ఇతర సిబ్బంది నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## ప్రశాంతంగా ఇంటర్ వార్షిక పరీక్షలు




న్యాల్ కల్, ఫిబ్రవరి 25, (జనం సాక్షి) :
ఇంటర్ వార్షిక పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా కొనసాగాయి. న్యాల్ కల్, హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు కొనసాగాయి. పరీక్షల పర్యవేక్షణాధికారులు వెంకన్న, యాదగిరిల పర్యవేక్షణ, ఎస్సై సుజిత్, పోలీస్ బృందం గట్టి భద్రతల మధ్య పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. తొలిరోజు 586 విద్యార్థులకు గాను 565 గురు విద్యార్థులు హాజరవ్వగా 21గురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని నిర్వహణాకారులు తెలిపారు.

## దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయించిన మదూర్ సర్పంచ్ దివ్య లింగం గౌడ్

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 25 (జనం సాక్షి): మండల పరిధిలోని మదూరు గ్రామంలో దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయించిన సర్పంచ్ దివ్యా లింగం గౌడ్. అనంతరం వారు మాట్లాడుతూ దోమల ద్వారా మలేరియా లాంటి విష జ్వరాలు ప్రబలకుండా దోమల మందు ఫాగింగ్ చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# గోపాలమిత్ర నూతన భవనం ప్రారంభం

## - మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి రామాయపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

తూప్రాన్, మనోహరాబాద్, ఫిబ్రవరి, 25.(జనం సాక్షి)
పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో మనోహరాబాద్ మండలం రామాయపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోపాలమిత్ర నూతన భవనాన్ని ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి హాజరై భవనాన్ని ప్రారంభించి శిబిరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పశుసంపదను పెంపొందించుకోవాలని, పశువులకు ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని పశువైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని పాడి పరిశ్రమను అభివృద్ధి పరచాలని రైతులకు పిలుపునిచ్చారు.జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య, పశు గణాభివృద్ధి సంస్థ ఈవో డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ పశువులలో ఎద లక్షణాలను సకాలంలో గుర్తించడం చాలా ముఖ్యమని చెప్పారు. కృత్రిమ గర్భధారణ ద్వారా మేలుజాతి దూడలు పొందవచ్చని, ముఖ్యంగా సెక్స్ సార్టెడ్ సీమెన్ వినియోగం వల్ల సుమారు 90 శాతం వరకు ఆడదూడలు జన్మించే అవకాశం ఉందని వివరించారు. ఈ విధానాన్ని రైతులు విస్తృతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. గోపాలమిత్రలు ఇంటింటికి వెళ్లి కృత్రిమ గర్భధారణ సేవలు అందిస్తూ మేలుజాతి దూడల జననం, పాల దిగుబడి పెంపులో కీలక పాత్ర పోషిస్తున్నారని అధికారులు అభినందించారు.రామాయపల్లి గ్రామ సర్పంచ్ జక్కుల సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో గోపాలమిత్ర నూతన భవనం ఏర్పాటవడం ఆనందదాయకమని తెలిపారు. గోపాలమిత్ర రామస్వామి గ్రామంలో అందుబాటులో ఉండి పాడిపశువులకు అవసరమైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ఏడి డాక్టర్ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్సలు చేసి



ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మొత్తం 128 గేదెలు, 15 ఆవులకు వివిధ రకాల చికిత్సలు అందించారు.మందుల పంపిణీలో అలెంబిక్ ఫార్మని?యూటికల్స్, ఎలాంకో సంస్థలు సహకారం అందించాయి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్, ఏడి డాక్టర్ తిరుపతి, తూప్రాన్ మండల పశు వైద్య అధికారి డాక్టర్ లక్ష్మి, చిన్న శంకరంపేట పశువైద్య అధికారి గీతా మాలిక, కాగజ్ మద్దూరు పశువైద్య అధికారి డాక్టర్ స్వప్న, పంచాయితీ కార్యదర్శి కవిత, గోపాలమిత్ర సూపర్వైజర్ సత్యనారాయణ, గ్రామ పాలకవర్గం సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించండి

– జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్
సంగారెడ్డి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి)
ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా జిల్లా రైతులను ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం వ్యవసాయ, ఉద్యానవన, సెరికల్చర్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓ లతో ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ




అధికారి శివ ప్రసాద్ ఏ ఈ ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వర్, గోద్రెజ్ సంస్థ జనరల్ మేనేజర్ స్వీటీ , ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు,ఏ.డి ఏ లు, ఏ.ఈ.ఓ లు పాల్గొన్నారు.

# ప్రమాదాలు విధి కాదు, మన నిర్లక్ష్య ఫలితమే

– జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు
మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):
రోడ్డు ప్రమాదాలు నివారించడం, ప్రమాదాల్లో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన " అరైవ్ ఆలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమాలలో భాగంగా మెదక్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ రోజు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పాల్గొని విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు విధి కాదని, మన నిర్లక్ష్య ఫలితమేనని స్పష్టం చేస్తూ, మన కుటుంబాల భద్రత కోసం, మన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ కోరారు. చివరగా విద్యార్థులతో రోడ్డు భద్రత అవగాహనా ప్రతిజ్ఞ చేయించారు. ఈ



కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, కళాశాల ప్రిన్సిపాల్ ఉస్సేన్, డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ మహేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పాలనాధికారులకు మొబైల్ యాప్‌పై శిక్షణ



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 25 (జనం సాక్షి): జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం గ్రామ పాలనాధికారులకు "మీ సేవ జీపీఓ మొబైల్ యాప్" వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీపీఓలు మీ సేవ జీపీఓ మొబైల్ యాప్‌లో లాగిన్ విధానం, మీ సేవ ద్వారా అప్లోడ్ అయ్యే ఆదాయం, కులం తదితర ధృవపత్రాల దరఖాస్తులను ఎలా పరిశీలించాలి, గ్రామస్థాయిలో ఫీల్డ్ వెరిఫికేషన్ ఎలా నిర్వహించాలి, అనంతరం ఆన్‌లైన్ ద్వారా రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మరియు డిప్యూటీ తహసీల్దార్లకు ఎలా అప్డేట్ చేయాలి వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కొత్తగా నియమితులైన గ్రామ పాలనాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, వారు తమకు కేటాయించిన క్లస్టర్ గ్రామాల్లో స్వంత కార్యాలయం ఏర్పాటు చేసి గ్రామస్థులకు అక్కడికక్కడే సేవలు అందించాలని ఆదేశించారు.

గ్రామ ప్రజలకు కులం, ఆదాయం, భూమి సంబంధిత పంచనామాలు వంటి ప్రభుత్వ సేవలను వారి గ్రామంలోనే అందించడమే జీపీఓల నియామక ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కులం, ఆదాయ ధృవపత్రాలు జారీ చేసే సమయంలో మరియు భూమి సంబంధిత పంచనామా విషయాల్లో సమగ్రంగా పరిశీలన చేయాలని స్పష్టం చేశారు. ప్రతి జీపీఓ తనకు కేటాయించిన గ్రామాల వివరాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామంలో ఉన్న మొత్తం భూమి విస్తీర్ణం, అటవీ భూమి, ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూమి, ఎండోమెంట్, వక్ఫ్ భూములు, వ్యవసాయ భూమి, చెరువులు, కాలువలు తదితర వివరాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామాల్లోని ప్రతి సర్వే నంబర్‌ను గుర్తించగల సామర్థ్యం జీపీఓలకు ఉండాలని పేర్కొన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జీపీఓలకు ప్రాథమిక శిక్షణ ఇవ్వడంతో పాటు భూ భారతీ చట్టంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామ పాలనాధికారులు గ్రామాల్లోనే కూర్చొని ప్రజలకు సేవలు అందిస్తూ, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా ప్రభుత్వ సేవలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పష్టం చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్, గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి భూమిపూజ



వెల్దండ ఫిబ్రవరి 25 ( జనంసాక్షి ) : ఇందిరా మహిళా శక్తి సంఘం నూతన భవనానికి కుప్పగండ్ల సర్పంచ్ ముక్తాల రమేష్ భూమి పూజ చేశారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కల్వకుర్తి ఎమ్మెల్యే అనిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామానికి రెండు మహిళా సంఘం భవనాలు మంజూరయ్యాయని ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందులో భాగంగా బుధవారం గొల్లోనిపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంఘం భవనానికి సర్పంచ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ, వార్డు సభ్యులు దున్న సుమతమ్మ, స్వాతి శివరాజ్, ఏఈ సురేందర్ రెడ్డి, నాయకులు దేరంగుల జంగయ్య, మహేష్, యాదయ్య, హుస్సేన్, శ్రీను ,లక్ష్మయ్య, రాజేష్ రెడ్డి ,వెంకటయ్య, ప్రభాకర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హక్కులను ఎమ్మెల్యే పరిరక్షిస్తున్నారు

**ఇన్నేళ్ల చరిత్ర ఉన్న పెబ్బేరు సంత బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే అవంతరాలు**

**ప్రజలకు మేలు చేసే ప్రయోజనాలు ఉండాలి గాని, అక్కసుతో ఎమ్మెల్యే పై నిరాధారణమైన మాటలు మానుకోవాలి**

**వ్యక్తిగత బేషాజలు మనసులో పెట్టుకొని మాజీ మంత్రి మాట్లాడడం సిగ్గుచేటు**

**అసభ్య పదజాలంతో ఎమ్మెల్యేపై చౌకబార్ మాటలు మాట్లాడడం సరైంది కాదు**

**విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ**




వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 25 జనంసాక్షి
ప్రజల హక్కులను పరిరక్షిస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడిన మాటలు అన్నీ వెనక్కి తీసుకోవాలని, పెబ్బేరు సంత ప్రజలకు అంకితం చేసేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పై నిరాధారణమైన మాటలు మానుకోవాలి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ లు డిమాండ్ చేశారు.

బుధవారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారీ, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్ శరవందలు మాట్లాడారు. ఎన్నో ఏండ్ల చరిత్ర ఉన్న పెబ్బేరు సంత పెబ్బేరు ప్రజలకు జీవనోపాధి గా ఆసరాగా నిలుస్తున్న సంతను బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సంతను కబ్జా చేసే కుట్రలు చేయడం వల్ల ఆటంకాలు ఎదురయ్యాయి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న స్థలాన్ని, పెబ్బేరు సంత స్థలాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అనుచరుడికి కట్ట పెట్టేందుకు కుట్రలు చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ పరశురాం, కాంగ్రెస్ నాయకులు శివ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు జానకి రాములు, తిరుపతయ్య ఉన్నారు.




# కాలనీల్లో వీధి దీపాల సమస్యను పరిష్కరించాలి

అమీన్పూర్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి)
అమీన్పూర్ డివిజన్ పరిధిలో ఆయా కాలనీలో వీధి దీపాలు సమస్యలు పరిష్కరించాలని పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి కోరారు. బుధవారం అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని కాలనీలో రాత్రిపూట వీధి దీపాలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆయనతోపాటు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నారు.

# ఐజ బస్టాండ్‌ను అకస్మాత్తుగా తనిఖీ చేసిన రీజినల్ మేనేజర్ సంతోష్



అల్లంపూర్ ఫిబ్రవరి 25(జనం సాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం లో అయిజ బస్టాండ్ పరిసర ప్రాంతాన్ని పరిశీలించిన రీజినల్ మేనేజర్ సంతోష్, గద్వాల డిపో మేనేజర్ సునీత.. ఐజ కంట్రోల్.. తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి రాచాలపల్లి వ్యక్తి గల్లంతు



ఊర్కొండ ఫిబ్రవరి 25, (జనం సాక్షి)
నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల పరిధిలోని మాదారం చెరువులో చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి గల్లంతయ్యాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాచాలపల్లి గ్రామానికి చెందిన బూర్గుల వెంకటయ్య (42) బుధవారం ఉదయం మాదారం చెరువులో చేపల వేటకు వెళ్లారు.వేట సాగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు.గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానిక ఈతగాళ్ల సహాయంతో చెరువులో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అయినప్పటికీ, వెంకటయ్య ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు గా విలపిస్తున్నారు.పోలీసు యంత్రాంగం నిరంతరం గాలింపును పర్యవేక్షిస్తోంది. ఈతగాళ్లు చెరువులో గాలిస్తున్నప్పటికీ, నీటి లోతు ఎక్కువగా ఉండటంతో ఆచూకీ లభించడం కష్టతరంగా మారింది. ఆచూకీ లభించే వరకు గాలింపు కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

మహమ్మదాబాద్ ఫిబ్రవరి 25 (జనం సాక్షి ): మహమ్మదాబాద్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, హాల్ టికెట్ తనిఖీ విధానం, సీసీ కెమెరాల పనితీరు, విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షల సందర్భంగా అవకతవకలు, కాపీయింగ్ జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలను ప్రశాంతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు



తీసుకోవాలని, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రముఖ కంపెనీలలో జాబ్ మేళా



గద్వాల టౌన్ ఫిబ్రవరి 25 జనంసాక్షి

ప్రముఖ కంపెనీలలో జాబ్ మేళా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహకారంతో ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల నందు మెగా జాబ్ మేళా మేజిక్ బస్ ఇండియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి27వ తేదీన ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు మెగా జాబ్ మేళా నిర్వహి స్తున్నారు. ఈ జాబ్ డ్రైవ్‌లో ప్రముఖ కంపెనీలు అయిన జస్ట్ డయల్, కాలిబర్,మెడ్ ప్లస్,టాషన్,ముత్తూట్ ఫైనాన్స్ తదితర సంస్థలు పాల్గొనను న్నాయి. జో.గద్వాల జిల్లా పరిధిలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న, డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు ఏ గ్రూప్ అయినా ఈ జాబ్ మేళాకు అర్హులు.ఈ జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు అదే రోజు అపాయింట్మెంట్ లెటర్ అందజేయ బడును అని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల యాజమాన్యం సూచించింది. సంబంధించిన బ్రోచర్‌ను కాలేజ్ ప్రిన్సిపాల్ చాంబర్‌లో సిపిడిసి మెంబర్స్ సాయి శ్యామ్ రెడ్డి, కాలేజ్ ప్రిన్సిపాల్ డా.ఎ.మీనాక్షి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసాద్,క్యారియర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ ఎం.సమత, అధ్యాపకులు ఎం.దేవుజా,జగన్ మోహన్,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## న్యాయవాదుల నిరాహార దీక్ష



అచ్చంపేట ఫిబ్రవరి 25ట జనం సాక్షిఉః: న్యాయవాద పరిరక్షణ బిల్లు కోసం అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అచ్చంపేట న్యాయవాదులు చేపట్టిన నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించిన సీనియర్ న్యాయవాది జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అనేక రోజులుగా న్యాయవాదుల పైన జరుగుతున్న దాడుల దృష్ట ప్రభుత్వం వెంటనే న్యాయవాద రక్షణ చట్టం బిల్లుని తీసుకొచ్చి న్యాయవాదులకు రక్షణగా నిలబడాలని కోరుచున్నాను

## 19 నుండి 25 వరకు శీతాకాల శిబిరం

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):

ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ నాగర్ కర్నూల్ విద్యార్థినీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా గగ్గలపల్లి గ్రామంలో ఈనెల 19 నుండి 25 వరకు శీతాకాల శిబిరం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిటిఓ నాగర్ కర్నూల్, గ్రామ సర్పంచ్ ఉషారాణి మరియు కళాశాల ప్రిన్సిపాల్ మదన్మోహన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి ఉమాదేవి గత వారం రోజులుగా నిర్వహించిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ శిబిరంలో భాగంగా విద్యా మరియు ఆరోగ్యం సామాజిక భద్రత పైన సర్వే నిర్వహించి ఆ ఫలితాలను గ్రామ సర్పంచ్ కి అందజేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్ మాట్లాడుతూ, చదువుతోపాటు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని అన్నారు. డిటిఓ మాట్లాడుతూ, విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉండి అదేవిధంగా రోడ్డు భద్రతలో భాగంగా విద్యార్థులు హెల్మెట్ లు ధరించాలని సూచించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, సర్వే నివేదికలో సూచించిన వాటిని గ్రామంలో అమలుపరుస్తానని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గండీడ్‌లో వార్డు సభ్యుల ఓరియెంటేషన్ శిక్షణ

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

గండీడ్ ఫిబ్రవరి 25(జనం సాక్షి): గండీడ్ మండల కేంద్రంలోని వ్యవసాయ రైతు వేదికలో నిర్వహించిన నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమానికి బుధవారం జిల్లా




కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శిక్షణకు హాజరైన వార్డు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశం అభివృద్ధి చెందాలంటే ముందుగా గ్రామాలు అభివృద్ధి చెందాలని, గ్రామాల అభివృద్ధికి స్థానిక పాలకవర్గం సమర్థవంతమైన పాలన అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీలకు సంబంధం లేకుండా నిర్వహించబడతాయని, గ్రామం ఒక చిన్న యూనిట్ కాబట్టి రాజకీయ భేదాభిప్రాయాలకు తావు లేకుండా గ్రామ ప్రజలందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా పేదలు మరియు వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు రాజ్యాంగం ద్వారా కల్పించిన పంచాయతీ రాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామపంచాయతీ చట్టాలు మరియు పరిపాలనా విధానాలపై స్పష్టమైన అవగాహన పొందాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి): కమ్యూనిటీ ప్యూర్ వాటర్ వారి సౌజన్యంతో స్థానిక డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే గీతాంజలి చొరవతో విద్యార్థులకు మంచినీటి కొరత తీర్చుటకు నీటి శుద్ధి ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది.



సిడిఎఫ్ సంస్థ ఆపరేటింగ్ మాస్టర్ ఎం రమేష్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి కాలేజీలో తప్పనిసరిగా రెండు లీటర్ల నీటిని తాగాలన్నారు నీటి యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, నీటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ సంస్థకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్య అతిథిగా స్థానిక మున్సిపల్ చైర్మన్ తీగల. సునేంద్ర వైస్ చైర్మన్ బి రమేష్, స్థానిక 17 వ కౌన్సిలర్ పి రాజేశ్వరి, కౌన్సిలర్ ఖజాఖాన్ పాల్గొన్నారు. తీగల సునేంద్ర మాట్లాడుతూ, కళాశాలకు ఎలాంటి అవసరం వచ్చినా మా పరిధిలోని విషయాలకు తప్పక బాధ్యత తీసుకొని నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు క్రిష్ణయ్య, ధర్మ, హాజీరా, సతీష్, సుధాకర్, కృష్ణ, అశోక్ మల్లికార్జున్, దీపిక తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# మహమ్మదాబాద్ పి.హెచ్.సిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మహమ్మదాబాద్ ఫిబ్రవరి 25 (జనం సాక్షి ): మహమ్మదాబాద్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి.హెచ్.సి.) బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మిక తనిఖీ చేశారు. గర్భిణి స్త్రీలకు సమయానుసారం పరీక్షలు నిర్వహించి, సరైన వైద్య సేవలు అందించాలనీ, పి.హెచ్.సి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పి.హెచ్.సి.కు చెకప్ కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలతో కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడారు. వారికి ఇది ఎన్నో డెలివరీ, హిమోగ్లోబిన్ (ఐరన్) శాతం ఎంత ఉందని అడిగి తెలుసుకున్నారు. హిమోగ్లోబిన్ శాతం తగ్గితే బలహీనత, నీరసం వస్తాయని, అందువల్ల సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీ రిజిస్టర్‌ను పరిశీలించి, హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న గర్భిణీ స్త్రీలకు ఐరన్ ఇంజక్షన్లు అందిస్తున్నారా అని మెడికల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్‌లో నమోదైన గర్భిణీలకు స్వయంగా ఫోన్ చేసి, వారు నెలనెలా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్నారా, ఐరన్ ఇంజక్షన్లు తీసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి లో ఎన్ని డెలివరీలు జరిగాయి అని మెడికల్ అధికారికి జిల్లా కలెక్టర్ అడుగగా, ఈ నెలలో మొత్తం 28 డెలివరీలు నమోదు కాగా, ఇప్పటివరకు 8 డెలివరీలు జరిగాయని మెడికల్ అధికారి తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ప్రతి నెలా సమయానుసారంగా పరీక్షలు నిర్వహించాలని, వారికి కావలసిన మందులను, వైద్య సేవలను సరిగా అందించాలని ఆదేశించారు. అనంతరం ఓ పి విభాగంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, రోజుకు ఎంతమంది ఓపీ రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 38 మంది ఓపీ రోగులు నమోదు అయినట్లు వైద్య అధికారులు తెలిపారు. ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించి, మందుల కొరత ఏదైనా ఉందా అని ప్రశ్నించగా, మందుల కొరత లేదని అధికారులు తెలిపారు. నమోదైన రోగులు ఎలాంటి ఆరోగ్య సమస్యలతో వస్తున్నారో కూడా కలెక్టర్ ఆరా తీశారు. ల్యాబ్, ప్రసవ గది తదితర విభాగాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. పి.హెచ్.సి్ కాంపౌండ్ వాల్ విరిగిపోవడం గమనించి, అక్కడున్న ఎంపీడీవోను వెంటనే వివరణ కోరారు. అదేవిధంగా, మహమ్మదాబాద్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పి.హెచ్.సి. పరిసరాలలో చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ ఉండడం గమనించి పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడం తమ బాధ్యత కాదా అని ప్రశ్నించారు.

# పాదయాత్రకు మద్దతుగా మహిళా న్యాయవాదుల నిరాహార దీక్ష




మహబూబ్ నగర్. బ్యూరో ఫిబ్రవరి 15(జనం సాక్షి ):నెవాదుల రక్షణ చట్టం కోసం పాదయాత్ర చేపడుతున్నటువంటి న్యాయవాదులకు మద్దతుగా మహబూబ్నగర్ న్యాయవాదుల సంఘం లోని మహిళా న్యాయవాదులు బుధవారం నిరాహార దీక్ష చేపట్టారు ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాదుల పక్షాన ఉమామహేశ్వరి ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ చట్టం తప్పనిసరిగా రావాలని అన్నారు. రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు పెరిగిపోయాయని అదే విధంగా హత్యలు కూడా జరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పాదయాత్రలకు మద్దతుగా ఈ దీక్ష చేపట్టడం జరిగిందని అన్నారు. ప వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకువచ్చి అమలు జరిగేలా చూడాలని ఆమె డిమాండ్ చేశారు . మహిళా న్యాయవాదులు నేహా సబితా ధనలక్ష్మి మమత ప్రభావతి నిర్మల హుమేరా అల్తమిష్ బేగం డి నిర్మల లు దీక్షలో ఉన్నారు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు లతోపాటు మాజీ అధ్యక్షుడు చంద్రమౌళి ఇతర సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులే కీలకం

**జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ**




మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25: జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం మహబూబ్ నగర్ టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ నాన్ గేజిట్టెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌నుఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి టీఎన్జీవో జిల్లా కార్యదర్శి చంద్ర నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణమోహన్, మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామ పాలనలో కీలక భూమిక పోషిస్తున్నారని కొనియాడారు.గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో వారి సేవలు అమూల్యమని తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల ఐక్యత, కృషి, నిబద్ధత వల్లే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఫోరం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు మరియు సభ్యుల మధ్య సమన్వయాన్ని పెంపొందించే ప్రయత్నాలు అభినందనీయమని అన్నారు.గ్రామీణ పరిపాలన బలోపేతానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు పంచాయతీ కార్యదర్శుల పోరం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శుల సేవలు గ్రామీణ అభివృద్ధికి వెన్నెముకలాంటివని అన్నారు. గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ పథకాల అమలు, పన్నుల వసూలు, పుట్టిన–చనిపోయిన నమోదు, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక వంటి అనేక కీలక బాధ్యతలను కార్యదర్శులు సమర్థంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామ సభల నిర్వహణ, అభివృద్ధి పనుల పర్యవేక్షణ, పారదర్శక పరిపాలనకు అవసరమైన రికార్డుల నిర్వహణ వంటి పనుల్లో కూడా కార్యదర్శుల పాత్ర అత్యంత ముఖ్యమని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేయడంలో వారే ప్రధాన మాధ్యమమని పేర్కొన్నారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఫోరం నాయకత్వం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం టౌన్ ప్రెసిడెంట్ మహేష్ రెడ్డి, బాల్‌నగర్ యూనిట్ కార్యదర్శి నరసింహులు ఫోరం కార్యదర్శి కృష్ణ, ట్రెజరర్ గఫార్, స్టేట్ ఫోరం సభ్యురాలు కల్పన, చంద్రశేఖర్, సాయినాథ్, కృష్ణ నాయక్, రవీందర్ రెడ్డి, చంద్రశేఖరు, శీను, శ్రీకాంత్, మోహన్, భాస్కర్ రెడ్డి, శ్రీను, శ్వేత జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఫోరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆటల పాటల అంగన్వాడి బడిలో మీ పిల్లల్ని చేర్పించండి

**--మహ్మదాబాద్ సర్పంచ్,రామ్ లాల్**



మహమ్మదాబాద్,ఫిబ్రవరి 25 జనంసాక్షి : తల్లిదండ్రుల్లారా..! ఆటలు. పాటలు.నేర్పే అంగన్ వాడి బడి లో మీ పిల్లలను చేర్పించండి అని సర్పంచ్ రాంలాల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అంగన్ వాడీ కేంద్రం(2)ని ఆకస్మికంగా తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ రాంలాల్.సూపర్వైజర్ అలవేలు ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలోని రిజిస్టర్లను పరిశీలించారు.విద్యార్థులకు ఇచ్చే పౌష్టికాహారం అందుతుందా లేదా అని విద్యార్థుల తల్లిదండ్రులను అడగగా పౌష్టికాహారం ఇస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

అంగన్వాడి కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతోపాటు విద్యార్థులకు ఆటలతో పాటలతో చదువు నేర్పినందుకు అంగన్వాడి టీచర్ ప్రియాంక ని మెచ్చుకున్నారు.అంగన్వాడీ కేంద్రానికి బాత్రూం లేదు విద్యార్థులకు.టీచర్లకు. ఇబ్బందిగా ఉందని వెంటనే బాత్రూం మంజూరు చేయగలరని కాలానివాసులు గ్రామస్తులు.సర్పంచ్ నీ కోరగా ఉపాధి హామీ టీఏ ఆంజనేయులుని చరవాణి ద్వారా సంప్రదించి బాత్రూం మంజూరు కోసం అప్లికేషన్ చేసి అధికారులకు పంపగలరని సర్పంచ్ ఆదేశించారు.అంగన్ వాడీ విద్యార్థులు చక్కగా చదువుకునేలా వారికి ఆటపాటల విద్యను అందించండి అంటూ పలకలు పంపిణీ చేసిన రంజాన్.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రహీం,మాజీ కారోబార్ పత్తి గోపాల్,వనజ,అనురాధ. విద్యార్థులు పాల్గొన్నారు.

# కంబలపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



శ్రీరంగాపూర్ మండల్ ఫిబ్రవరి 25 జనం సాక్షి. శ్రీరంగాపూర్ మండలంలోని కంబాలాపురం గ్రామంలో బుధవారం పెబ్బేరు లో ఉన్న జనని హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసి తగిన మందులను ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 200 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొని మందులను తీసుకోవడం జరిగింది. కంబలపురం సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూగ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కంబాలపురం గ్రామ ప్రజల తరఫున జనని ఆస్పటల్ వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. జనని ఆస్పటల్ వైద్యులు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు పెద్దలకు యువకులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్వత రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ నార్య నాయక్, గంగాధర్,కృష్ణయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పట్టపగలే రెండు ఇళ్లలో చోరీ

గద్వాల టౌన్ ఫిబ్రవరి 25 జనంసాక్షి : జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో పట్టపగలే రెండు ఇళ్లలో చోరీకీ గురయ్యాయని స్థానికులు తెలిపారు.చోరీకి గురైన కుటుంబ సభ్యులు రెండు తులాల బంగారు సుమారు 7000 రూపాయలు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్న పోలీసులు.

# బిల్లులు రాలేదని స్కూల్ గేటుకు తాళం వేసిన కాంట్రాక్టర్



మిడ్జిల్. ఫిబ్రవరి 25.( జనం సాక్షి) మండలంలోని పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అప్పులు చేసి పనులు చేపడితే గత మూడు సంవత్సరాల క్రితం కాంట్రాక్టర్ మిత్తికి డబ్బులు తెచ్చి ప్రహరీ గోడ పనుల నిర్మిస్తే బిల్లులు చెల్లించడం లేదని కాంట్రాక్టర్ బుధవారం కాంచనపల్లి గ్రామంలో స్కూలు గేటుకు తాళం వేశారు. గత ప్రభుత్వ హయాంలో 23 లక్షల నిధులతో మంజూరైన ప్రహరీ గోడ బాత్రూం నిర్మాణ బిల్లులు చెల్లించక పోవడంతో తెచ్చిన అప్పులు పెరగడంతో ఆవేదనకు గురైన కాంట్రాక్టర్ బిల్లులు చెల్లించాలని స్కూలు గేటుకు తాళం వేశారు. బిల్లులు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందించడం లేదని అన్నారు. స్కూల్ గేటుకు తాళం వేయడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు స్కూలు బయట ఎండలో కూర్చున్నారు. విద్యార్థిని విద్యార్థులకు చదువులకు ఇబ్బందులు కలిగించవద్దని ఉపాధ్యాయులు కాంట్రాక్టర్ తో మాట్లాడి చిన్న గేటు తాళం విరగొట్టి విద్యార్థులను పాఠశాలలకు పంపించారు.

# పెళ్లికూతురుకి పెళ్లి కానుక అందజేత

**– ఎల్కిచెరువు సర్పంచ్ సోమల నాయక్**

మహమ్మదాబాద్ ఫిబ్రవరి 25 జనంసాక్షి : ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటా అంటూ సర్పంచ్ సోమల నాయక్ పేర్కొన్నారు.మహ్మదాబాద్ మండలలోని ఎల్కిచెరువు తండా సర్పంచ్ సోమల నాయక్ ఎన్నికల్లో గ్రామంలో ప్రతి మహిళ పెళ్ళికి పెళ్లి కానుకగా అందజేస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీని గుర్తుపెట్టుకుని బుధవారం నాడు బోయగుడిసె ల్లో ఓ పెళ్లికూతురుకు పెళ్లి కానుకగా 5016,నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలునాయక్,తుక్య నాయక్, అంజలయ్య,వెంకటేష్,కాళ్య నాయక్,శ్రీను, ఎల్లయ్య,లాలు, రమేష్,పాల్గొన్నారు.



## నామపూర్‌లో విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



**పాపన్నపేట, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** విద్యుత్ ఘాతంతో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన నామాపూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ దేవిదాస్ కథనం మేరకు.. గ్రామానికి చెందిన గనాజిగారి నర్సింలు (49) వ్యవసాయం చేసుకుంటూ జీవితం సాగిస్తున్నాడు. పొలం వద్ద పనుల కోసం బుధవారం ఉదయం ఇంటి నుంచి పొలం వద్దకు వెళ్లాడు.పొలంలో అడవి పందుల కోసం రక్షణగా ఏర్పాటు చేసిన విద్యుత్ తీగకు తగిలి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడంతో సమీపంలో ఉన్న పొలాల వద్ద ఉన్న స్థానికులకు ఫోన్ చేయగా వారు అక్కడికి వెళ్లి చూడగా విద్యుత్ షాక్ కి గురై మృతి చెంది పడి ఉన్నాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి భార్య బాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ వెల్లడించారు.

## విద్యార్థిని రేణుక ఆరోగ్యంపై ఆరా



**పాపన్నపేట, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)** : విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.బుధవారం నాగ్సాన్ పల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.విద్య భవిష్యత్తు అని,విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పలు రికార్డు లను తనిఖీ చేశారు. విద్యార్థిని రేణుక హాజరు శాతం,ఆరోగ్యం పై ఆరా తీశారు. ప్రధానోపాధ్యాయులు నజీరుద్దీన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్,నర్సింలు ఉన్నారు.

## వాలీబాల్ పోటీల్లో మల్దకల్ మొదటి బహుమతి




**మల్దకల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయి ఆటల పోటీలలో మల్దకల్ వాలీబాల్ లో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి గెలుచుకోవడం జరిగింది. అదేవిధంగా అథ్లెటిక్స్ పరుగు పందెంలో మూడవ స్థానాన్ని సాధించడం జరిగింది.విద్యార్థులు జిల్లా స్థాయిలో ఆటల పోటీలలో రాణించడం పట్ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## యువత భవితకు క్రీడలే మార్గదర్శకం

### వేగా 9 టి10 ప్రీమియర్ లీగ్ ప్రారంభం




**జడ్చర్ల, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం క్రీడా కోలాహలంతో ఉప్పొంగింది. నియోజకవర్గ స్థాయి వేగా9 టి 10 ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను జడ్చర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కమలాకర్, మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, కాల్వ రామ్ రెడ్డి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు క్రీడా స్ఫూర్తి ఎంతో అవసరమని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడమే కాకుండా యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని అలవరుస్తాయని పిలుపునిచ్చారు. యువత భవితకు క్రీడలే నిజమైన మార్గదర్శకమని స్పష్టం చేశారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా టోర్నమెంట్ జెర్సీలను ఆవిష్కరించారు. పోటీల్లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్‌లో ఎం జె ఆర్ రైజర్స్, రెహాన్ తుఫాన్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోరులో ఎంజెఆర్ రైజర్స్ జట్టు 13 పరుగుల తేడాతో విజయం సాధించి శుభారంభం చేసింది. కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్, ఆర్గనైజర్స్, స్పాన్సర్స్ సతీష్, గోవర్ధన్, మహేష్, నరసింహ, సాయి, ఓర్సు నరేష్, కోట్ర భరత్, అశోక్ రెడ్డి, కొండేడు సురేష్, సంతు చారి, ఈటె శీను తదితరులు పాల్గొన్నారు.

# నిమ్జ్ భూ నిర్వాసితులకు ఎకరానికి రూ.15 లక్షల పరిహారం

### పరిహారం పొందని భూనిర్వాసితులకు పంపిణీ

### సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విశాలాక్షి



**న్యాల్‌కల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** జాతీయ ఉత్పాదక మండలి (నిమ్జ్ ) ప్రాజెక్టులో భూములు కోల్పోయిన అర్హులైన భూ నిర్వాసితులకు నష్టపరిహారం పంపిణీ చేసేందుకు జాబితాను సిద్ధం చేసినట్లు, ఈ మేరకు జనరల్ అవార్డు కింద ఎకరానికి రూ:15 లక్షల చొప్పున పరిహారాన్ని అందించనున్నట్లు జిల్లా అదనపు (నిమ్జ్ ) కలెక్టర్ విశాలాక్షి స్పష్టం చేశారు. బుధవారం న్యాల్‌కల్‌లోని తహసిల్దార్ రెవెన్యూ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిమ్జ్ , రెవెన్యూ, గ్రామ పాలనాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంతవరకు నష్టపరిహారం పొందని అర్హులైన భూ నిర్వాసితులు వెంటనే అవసరమైన భూపత్రాలను సమర్పించి నష్టపరిహాన్ని పొందాలని సూచించారు. మండలంలోని న్యామతాబాద్, హద్నూర్, రేజింతల్, ముంగి, గుంజేట్టి, తదితర గ్రామాలకు చెందిన పలువురు భూ నిర్వాసితులు ఇంతవరకు నష్ట పరిహారం పొందలేదని, భూనిర్వాసితుల వివరాలను సేకరించి, నష్టపరిహారం అందేలా అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం 2002 – 2025 ఎన్నికల ఓటర్ జాబితా, భూ భారతి పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ప్రభులు, ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ కారుణ్య నియామకంపై ఆర్డీవో విచారణ



**మల్దకల్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి)** మండల పరిధిలోని బిజ్వారం రేషన్ షాపు డీలర్‌గా నర్వ సర్వోత్తంరెడ్డి కారుణ్య నియామకం కోసం తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. సర్వారెడ్డి 2021 సంవత్సరంలో మృతిచెందాడు. సంవత్సరం తర్వాత కారుణ్య నియామకం కోసం నర్వ సర్వోత్తమ్‌రెడ్డి దరఖాస్తు చేసుకోగా అధికారులు రాధిక మహిళా సంఘం పేరిట తాత్కాలికంగా బియ్యం పంపిణీ కోసం ఆర్డర్ ఇచ్చారు. అప్పటినుండి గ్రామంలో రేషన్ పంపిణీ జరుగుతుంది. గత సంవత్సరం 24.11.2025 నర్వ సర్వోత్తమ్ రెడ్డికి గత ఆర్డిఓ అలివేలు ఆర్డర్ ప్రోసిడింగ్ ఇవ్వడం జరిగింది.కానీ ఇప్పటివరకు తాసిల్దార్ రేషన్ సంబంధించిన ఈపాస్ మిషన్‌ను ఇవ్వకుండగా ఆర్డర్ కాపీని ఇంప్లిమెంట్ చేయకుండా జాప్యం చేస్తూ అధికారులుఆలస్యంగా చేస్తున్నందున బాధితుడు నర్వ సర్వోత్తమ్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. దీనిపై గద్వాల ఆర్డీవో శ్రీనివాసరావు,తహసిల్దార్ ఝాన్సీరాణి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారంవిచారణ సమావేశం ఏర్పాటు చేశారు. ఒకసారి ఆర్డర్ కాపీ ఇచ్చిన తర్వాత విచారణ చేయనవసరం లేదని బాధితుడు ఆరోపించారు.రేషన్ షాపు డీలర్‌గా నర్వా సర్వోత్తమ రెడ్డి నియామకంపై అభ్యంతరం చేస్తూ గ్రామస్తులు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలోరెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మహేందర్, జీపీఓ రంగన్న,పంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలకు షాపులు కేటాయించండి

### సైబరాబాద్ కమిషనర్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

### భారతినగర్ సమస్యలపై వినతి



**రామచంద్రపురం, ఫిబ్రవరి 25(జనంసాక్షి)** : భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డివిజన్ పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. బొంబాయి కాలనీ రైతు బజార్ టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్‌లో సింగిల్ బిడ్ షాపుల కేటాయింపుపై స్పష్టత లేకపోవడంతో పలువురు మహిళలు నిరాశకు గురయ్యారని తెలిపారు. ముందస్తుగా సింగిల్ బిడ్ షాపులు కేటాయించబోవని తెలియజేయ లేదని, దరఖాస్తు చేసినవారికి అవే కేటాయించాలని కోరారు. టెండర్‌లో పొందుపరచని 22 షాపులకు తక్కువ ధర నిర్ణయించి మహిళా స్వయం సహాయక సంఘాలు, ఆర్థికంగా బలహీన మహిళలకు కేటాయించాలని సూచించారు. స్టాండింగ్ కమిటీ ఆమోదించిన మిగతా 33 షాపులకు త్వరితగతిన టెండర్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. బొంబాయి కాలనీ కమ్యూనిటీ హాల్‌కు సమీప కాలనీల ప్రజలకు అందుబాటులో ఉండేలా సరసమైన ధర నిర్ణయించాలని సూచించారు. ఎంఎంటీఎస్ నుండి అన్నమయ్య ఎన్‌క్లేవ్ వరకు ఆమోదించబడిన బీటీ రోడ్డు పనులను వేగవంతం చేయాలని కోరారు. అమీన్పూర్ సర్కిల్ కార్యాలయాన్ని రామ చంద్రాపురం సర్కిల్ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయానికి మార్చిడి చేయాలని, తద్వారా ప్రజలకు ఒకే చోట సేవలు అందుబాటు లోకి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్యతో కలిసి కమిషనర్‌కు ప్రత్యేక వినతిపత్రం అందజేశారు. సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ సృజన హామీ ఇచ్చినట్లు తెలిపారు.